


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

గురువారం 19, మార్చి 2026


మహిళలు అద్భుతంగా రాణిస్తూ జిల్లాను ప్రగతి పథంలో

# ముందుకు తీసుకెళ్తున్నారు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి






2 లో..

**ఖమ్మం, సూర్య బ్యూరో :** గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అనేక విభాగాలు, రంగాలలో మహిళలు రాణిస్తూ ఖమ్మం జిల్లాను ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కొంత ఆలస్యం జరిగినప్పటికీ పండుగ వాతావరణంలో నేడు మహిళా దినోత్సవ వేడుకలు జరుపు కోవడం సంతోషంగా ఉందని అన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అనేక విభాగాలలో మహిళలు బాగా రాణిస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తూ అనేక అంశాలలో ఖమ్మం జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచుతున్నారని తెలిపారు.

## 196 కోట్లతో ఖమ్మం
# కార్పొరేషన్ బడ్జెట్

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్, సాధారణ కౌన్సిల్ సమావేశాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం, సూర్య బ్యూరో:** 196 కోట్లతో ఖమ్మం కార్పొరేషన్ బడ్జెట్ ప్రతిపాదించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో నగర మేయర్ పునుకొల్లు నీరజ అధ్యక్షతన నిర్వహించిన బడ్జెట్, సాధారణ కౌన్సిల్ సమావేశాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.

2 లో..



# పరాభవనామ సంవత్సరానికి స్వాగతం

2 లో..



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** తెలుగువారు అత్యంత ఉపనిషత్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే ప్రధాన పండుగ ఉగాది. ఇది నూతన సంవత్సరానికి ఆరంభానికి సంకేతం, బ్రహ్మదేవుడు చైత్ర శుద్ధ పాడ్యమ రోజున సృష్టిని ప్రారంభించాడని వేద పండితులు ద్వారా సుస్పష్టంగా తెలుస్తుంది. సృష్టికి ముందు బ్రహ్మదేవుడు మత్స్య అవతారంలో విష్ణు వేదాలను రక్షించాడనిపురాణాలు, వేద పండితులు, ఉపనిషత్తుల ద్వారా తెలుస్తుంది. ఈ పండుగ దైవ సంబంధమైన పండుగ కాదని ఇది కేవలం కాలానికి సంబంధించిన పండగని తెలుస్తుంది.

ఉగాది పర్వదినంపై సూర్య ప్రత్యేక కథనం..

# ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరును పెంచాలి

కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం కలక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) - జిల్లాలో ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరును పెంచేందుకు బ్యాంకులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు.డిసెంబర్--2025 త్రైమాసికానికి సంబంధించిన జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్సీ) సమావేశం బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించబడింది.ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షత వహించగా, లీడ్ బ్యాంక్ మేనేజర్, నాబార్డ్ ప్రతినిధులు, వివిధ వాణిజ్య

2 లో..



# ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరును పెంచాలి



బ్యాంకులు, గ్రామీణ బ్యాంకుల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రాధాన్యతా రంగ రుణాల లక్ష్యాలు, సాధనపై సమగ్ర సమీక్ష నిర్వహించబడింది. 31 డిసెంబర్ 2025 నాటికి జిల్లాలో మొత్తం ప్రాధాన్యతా రంగంలో 4945.28 కోట్ల లక్ష్యానికి గాను 4010.50 కోట్లు మంజూరు చేయబడగా, 81.10 శాతం సాధన నమోదైనట్లు సమావేశంలో వెల్లడించారు .వ్యవసాయ రంగంలో 3899.28 కోట్ల లక్ష్యానికి గాను 3339.70 కోట్లు మంజూరు చేసి 85.65 శాతం సాధన నమోదైంది. ఇందులో పంట రుణాలు 2291.82 కోట్ల లక్ష్యానికి గాను 1415.69 కోట్లు (61.77%), అగ్రి టర్మ్ లోన్స్ 1416.09 కోట్ల లక్ష్యానికి గాను 1280.21 కోట్లు (90.40%), అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ 31.41 కోట్ల లక్ష్యానికి గాను 18.44 కోట్లు (58.71%), అనుబంధ కార్యకలాపాలు 159.97 కోట్ల లక్ష్యానికి గాను 625.35 కోట్లు (390.92%) మంజూరు చేయబడినట్లు వివరించారు. ఎంఎస్‌ఎంఈ రంగంలో రూ 847.80 కోట్ల లక్ష్యానికి గాను రూ 563.90 కోట్లు మంజూరు చేసి 66.51 శాతం సాధన నమోదైంది. విద్యా రుణాల్లో 13 కోట్ల లక్ష్యానికి గాను 9.70 కోట్లు (74.62%), గృహ రుణాల్లో 26.30 కోట్ల లక్ష్యానికి గాను 21.68 కోట్లు (82.43%) మంజూరు చేశారు. సామాజిక మౌలిక వసతుల రంగంలో 3.30 కోట్ల లక్ష్యానికి గాను 0.33 కోట్లు మాత్రమే మంజూరు కావడంతో 10 శాతం సాధన నమోదైందని తెలిపారు. ఈ సందర్భంగా రైతు రుణాల పంపిణీ అంశంపై బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పంట రుణాల పంపిణీ తక్కువగా వున్న బ్యాంకు అధికారులను తక్కువగా ఉండటంపై కారణాలను ఆరా తీశారు. రైతులు తమ రుణాలను సకాలంలో రీన్యువల్ చేసుకునే అంశంపై విస్తృత అవగాహన కల్పించాలని, వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. పునరుత్పాదక ఇంధన రంగంలో 3.24 కోట్ల లక్ష్యానికి గాను 12.37 కోట్లు మంజూరు చేసి 381.79 శాతం సాధన నమోదవడం సానుకూలంగా ఉన్నదని తెలిపారు. ఇతర విభాగాల్లో 152.35 కోట్ల లక్ష్యానికి గాను 62.82 కోట్లు (41.23%) మంజూరు చేయబడినట్లు వివరించారు. స్వయం సహాయక సంఘాలు -- బ్యాంక్ లింకేజీ, ఎన్పీఏల తగ్గింపు, ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలు (పీఎం స్వనిధి, పీఎంఈజీపీ, పీఎం ముద్ర, పీఎం విశ్వకర్మ, పీఎంఎఫ్ఎంఈ, ఏఐఎఫ్) పై సమీక్ష నిర్వహించి, అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో బ్యాంకింగ్ సేవలు ప్రతి గ్రామానికి విస్తరించేలా చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి లక్ష్య సాధనలో ముందుండాలని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. అనంతరం నాబార్డ్ వారు రూపొందించిన పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, పశు సంవర్ధక శాఖ అధికారి, మత్స్య శాఖ అధికారి ఇంతియాజ్ ఖాన్, రిజర్వ్ బ్యాంక్ అధికారులు నాబార్డ్ అధికారులు సంబంధిత శాఖల అధికారులు అన్ని బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# హోటళ్ళలో సివిల్ సప్లై అధికారుల ఆకస్మిక తనిఖీలు

**- 36 గ్యాస్ సిలిండర్ల స్వాధీనం**



దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)-మండల కేంద్రంలోని కిరాణా షాపులు,హోటళ్లలో సివిల్ సప్లై అధికారులు బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచిన 36 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేసారు. సీజ్ చేసిన సిలిండర్లను చిలకల గండి ముత్యాలమ్మ గ్యాస్ గోడౌన్ కు తరలించారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, షీ టీమ్స్, భరోసా, ఇందిరా మహిళా శక్తి వంటి అనేక కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు అవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్య, వైద్యం అన్ని రంగాలలో ఖమ్మం జిల్లా ముందుండేలా ఉద్యోగినులు, సిబ్బంది పని చేయాలని కలెక్టర్ సూచించారు. లిజిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పరిపాలనలో మహిళా ఉద్యోగినులు కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మహిళా శిశు సంక్షేమ శాఖలో అనేక నూతన కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. మంచి పనితీరుతో విధులు నిర్వహిస్తున్న మహిళ సిబ్బందికి నేడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సత్కారం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు భద్రత కల్పించే విధంగా సఖి కేంద్రం పనిచేస్తుందని అన్నారు. అనంతరం డి.ఆర్.ఓ. పద్మశ్రీ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ భారతి రాణి, వివిధ రంగాలలో సేవలు అందించిన మహిళలను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సమావేశంలో మహిళా ఉద్యోగినులు, జిల్లా అధికారులు, సిడిపిఓ., డి.హెచ్.ఈ. డబ్ల్యూ సమ్రీన్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# పరాభనామ సంవత్సరానికి స్వాగతం

మనిషికున్న వనరులలో అన్నిటికంటే విలువైనది కాలం, అది వ్యర్థమైన, కరిగిపోయిన తిరిగిరాని గమనం. కాలం ద్వారా మనిషికి వచ్చిన వనరులు భంగపరిచేందుకు పరాభనామ సంవత్సరం స్వాగతం పలుకుతుంది. ఈ కాల గమనం గ్రహణ నక్షత్ర రుతువు, మాస వర్షాలు ఈరోజే నుంచే ప్రారంభం అవుతాయని నమ్మకం. విష్ణుమూర్తి మత్స్య అవతారాన్ని ధరించి సోమకుడని రాక్షసుడిని సంహరించి వేదాలను బ్రహ్మకు అప్పగించిన రోజే ఉగాది.

**-ఉగాది పచ్చడి:**

ఉగాదికి పండక్కి ప్రత్యేక ఆకర్షణ కలిగిందే ఉగాది పచ్చడి. ఇందులో ఉండేది తీపి (బెల్లం-సంతోషం) పులుపు(చింతపండు-మణిపుణ్యం) కారం (మిరప-సహనం) (ఉప్పు-రుచి) పొగరు (మామిడి-కొత్త ఆలోచనలు) చేదు (వేప పువ్వు-కష్టాలు) జీవితంలో తీపు చేదు కలిగినదే జీవితము. ఆ జీవితంలో ఆనందచాలను పూజించేదే ఉగాది. పదాలు వేరైనా అర్థం ఒకటే అనేదే చూపించేదే ఉగాది పచ్చడి. పదార్థాలు వేరైనా రుచులు ఒక్కటే. ఇందులో భావాలు వేరైనా భాష్యం ఒకటే. అన్నిటికి తీపి గుర్తులుగా ఉండేదే ఉగాది పండుగ.

**-చిరు మందహాసం మామిడి:**

వసంత రుతువు ప్రారంభంతో ప్రకృతిలో మొదలయ్యే వన సంరక్షణకు కొత్తగా సిగురించే మామిడి పూత ఆహ్లాదకరమైన వాతావరణానికి నాంది పలుకుతుంది. వాతావరణంలో మార్పులు తెచ్చేదే వసంత రుతువు వసంత ఋతువుకు మామిడికాయలకు దగ్గర సంబంధం ఉంటుంది. వసంత రుతువులో పక్షులు కిలకలా రాగాలు, కోయిల గొంతు వీణ స్వరాలు, వినిపించేదే ఉగాది. ఇక్కడి నుంచే మామిడి పువ్వుకి మాట వస్తుంది. కోయిల గొంతుకి కూత వస్తుంది. వేప చెట్టుకు పూత వస్తుంది, దీనికి తోడు పసిడి బెల్లం తోడై వస్తుంది. గుమ్మాలకు పచ్చని తోరణాలు తెచ్చింది మామిడి పూతలు. మామిడి తోనే జీవితం మమేకమై శోభాశితమైన చిరు మందహాసం కలిగిస్తుంది. దూరమైన జీవితాలు మమేకమై కొత్త జీవితాలు ప్రారంభిస్తారు.

**-పరాభనామ సంవత్సరానికి ఉగాది సవాల్**

చైత్ర శుద్ధ పాడ్యమి రోజున సృష్టితో ప్రారంభమైన ఉగాది పండుగకు, పరాభనామ సంవత్సరం సవాలు విసురుతుంది. మంచి చెడు తీపి గుర్తులతో మమేకమై ప్రారంభమైన ఉగాది పండుగకు పరాభనామసంవత్సరంలో ఎన్ని అడ్డంకులు, ఆక్షేపణలు, అవమానాలు తో స్వాగతం సుమాంజలి పలుకుతుంది అని వేద పండితుల మాట. ఈ సంవత్సరాన్ని లోతుగా విశ్లేషిస్తే ప్రకృతి వైపరీత్యాలు, యుద్ధ తంత్రాలు, మానవులకు పరాభం. పాడిపంటలకు, భంగపాటు కలిగిస్తుందని వేదపండితుల ద్వారా తెలుస్తుంది. ఈసంవత్సరములో ప్రకృతి సృష్టించే వికృత రూపాలు, అధిక వర్షాలు జన నష్టం పశు నష్టం కాలం కలిసి రాకపోవడం పరాభనామ సంవత్సరానికి నాంది.

# 196 కోట్లతో ఖమ్మం కార్పొరేషన్ బడ్జెట్...

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత అత్యంత ముఖ్యమైన కార్పోరేషన్ ఖమ్మం మాత్రమేనని అన్నారు. 196 కోట్లతో 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ బడ్జెట్ ప్రతిపాదించడం జరిగిందని, ఈ నిధులతో నగరవాసులకు మెరుగైన సేవలు అందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్పోరేషన్ లో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో మంచి సంస్కరణలు తీసుకొని వచ్చి చాలా సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కరించి నందుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. కార్పోరేషన్ ప్రతి రోజు పని ఉంటుందని, చెత్త సేకరణ, డ్రెయిన్ క్లీన్ చేయడం, స్ట్రీట్ లైట్ నిర్వహణ, నీటి సరఫరా వంటి పనులు నిరంతరం పర్యవేక్షించాల్సి ఉంటుందని అన్నారు. నగరం పరిధిలో ఉన్న స్ట్రీట్ లైట్ మానిటరింగ్ కోసం సెంటర్ సిస్టం ఏర్పాటు చేశామని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం కాని పక్షంలో సంబంధిత లబ్ధిదారుల నుంచి లెటర్ తీసుకొని అర్హులైన ఇతర లబ్ధిదారులకు కేటాయింపులు జరిగేలా ఏఈ హౌసింగ్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన పురోగతి ఆధారంగా ఎప్పటికప్పుడు బిల్లులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఏప్రిల్ మొదటి వారం నాటికి ఖమ్మం జిల్లా పరిధిలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పూర్తి అవుతాయని కలెక్టర్ తెలిపారు.

43వ డివిజన్ పరిధిలో చేపట్టిన విధంగా కార్పొరేషన్ వ్యాప్తంగా ఆస్తుల విలువలు మరొక్కసారి పరిశీలించి ఆస్తి పన్ను సవరించాలని కలెక్టర్ సూచించారు. నగరంలో ఉన్న భవనాలు, ఇతర నిర్మాణాలను మరొక్కసారి పునః పరిశీలించి వసూలు చేయాల్సిన ఆస్తి పన్ను సవరించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సొంత ఆదాయాలను పెంచుకోవడంపై దృష్టి సారించాలని అన్నారు. నగరంలో డార్క్ ఏరియా గమనించి ఎక్కడ చీకట్లు ఉండకుండా స్ట్రీట్ లైట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వీధి దీపాల మరమ్మత్తు పనులు ఎప్పటికప్పుడు వెంటనే జరిగేలా చూడాలని అన్నారు. విలీన ప్రాంతంలో అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకునేందుకు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా అవసరమైన చర్యలు చేపట్టవచ్చని అన్నారు. నీటి కనెక్షన్ ఇతర పనుల కోసం రోడ్ల తవ్వకాలు చేపట్టినప్పుడు వాటి మరమ్మత్తుకు కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ అభివృద్ధి పనుల కోసం రోడ్ల తవ్వకాలు చేపట్టినప్పుడు మళ్లీ పూర్వపు స్థితికి రోడ్డును తీసుకువచ్చే బాధ్యత తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నగర వ్యాప్తంగా ఉన్న గుంతలను పూడ్చి వేసినందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సమావేశంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, నగర ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా కార్పొరేటర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు.

# మహిళల సాధికారత కోసం అందరు కృషి చేయాలి

-పురుషులతో సమానంగా రాణించే మహిళలు సమిష్టిగా కృషిచేయాలి
-సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా
-గౌతంపూర్ కమ్యూనిటీ హాల్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )- మహిళలు విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో రాణించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ప్రగతి గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో గౌతంపూర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో మహిళలకు మరింత గౌరవం పెరగాలని, మహిళల పట్ల వివక్షను రూపుమాపాలని, మహిళపై లింగవివక్ష చూవుతున్న క్షిణ సంస్కృతిని పారదోలెందుకు కలిసికట్టుగా పోరాడి మహిళల సాధికారతకు సహకరించాలన్నారు. ఏడు సార్లు లోక్‌సభ సభ్యురాలిగా గెలుపొందిన గీతా చటర్జీ లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలు రెండింటిలోనూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కోసం చేసిన పోరాటం స్ఫూర్తితో చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించినప్పుడే వివక్ష రూపుమాపబడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. విఓఎ పద్మ, రత్నకుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జునరావు, గౌతం పూర్ సర్పంచ్ కళ్యాణి, విద్యానగర్ సర్పంచ్ భూక్యా శాంతి, వసుంధర సుమంగళి షాపింగ్ మాల్ తాటిపల్లి శంకర్ బాబు దంపతులు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, విద్యానగర్ ఎస్ కెటి జ్యుయలరీ దోసపాటి క్రాంతి, డాక్టర్స్ సాగారిక, నేహా తదితరులు పాల్గొన్నారు.

# పండుగల వేళ ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలి

-మసీదులు, దేవాలయాల వద్ద పారిశుద్ధ్యం మెరుగుపర్చాలి
-ప్రార్థనా స్థలాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి
-అధికారులు సమన్వయంతో పండుగ ఏర్పాట్లు పర్యవేక్షించాలి
- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- ఉగాది, రంజాన్ పండుగలను పురస్కరించుకుని నియోజకవర్గ పరిధిలోని దేవాలయాలు, మసీదులు, ఈద్గాల వద్ద పారిశుద్ధ్య పనులను మెరుగుపర్చాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న ఆయన బుధవారం ఫోన్ ద్వారా కార్పొరేషన్, పంచాయతీ రాజ్, విద్యుత్, పోలీసు శాఖల అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండుగ రోజుల్లో భక్తులకు, ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రార్థనా స్థలాల వద్ద ప్రత్యేక విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. వేసవి ఎండల దృష్ట్యా తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను కోరారు. పండుగ వేళల్లో రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు. నియోజకవర్గ ప్రజలందరూ పండుగలను సుఖసంతోషాలతో జరుపుకోవాలని, ఈ మేరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.

# జర్నలిస్ట్ సతీష్,మాధవి దంపతులను ఆశీర్వదించిన కాసాని నాగశేష పద్మ

## తిరుమలకుంటలో సందడి నూతన వధూవరులకు వస్త్రాల బహుకరణ



అశ్వారావుపేట, ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)- అశ్వారావుపేట మండలంలోని తిరుమలకుంట గ్రామంలో బుధవారం సందడి నెలకొంది. ప్రముఖ పాత్రికేయుడు, నిబద్ధత గల జర్నలిస్టుగా పేరుగాంచిన గడ్డం పుల్లారావు, లక్ష్మి కాంతం దంపతుల కుమారుడు గడ్డం సతీష్, మాధవి వివాహ వేడుక అనంతరం జరిగిన రిసెప్షన్ కార్యక్రమానికి సంబంధించి బిఆర్ఎస్ మహిళా నాయకురాలు కాసాని నాగశేష పద్మ ప్రత్యేకంగా విచ్చేశారు. ఈ నెల 16న సతీష్ స్వగృహం వద్ద రిసెప్షన్ వేడుక అత్యంత వైభవంగా నిర్వహించబడింది. అయితే, ఆ సమయంలో కొన్ని అనివార్యమైన కారణాల వల్ల నాగశేష పద్మ హాజరుకాలేకపోయారు. తన ఆత్మీయ మిత్రుడు, సమాజ హితం కోసం కలం పట్టిన జర్నలిస్ట్ సతీష్ వివాహ వేడుకకు సకాలంలో రాలేకపోవడంతో, బుధవారం ఆమె స్వయంగా వారి నివాసానికి చేరుకున్నారు. వధూవరులను కలసిన నాగశేష పద్మ, వారికి నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గడ్డం పుల్లారావు - లక్ష్మి కాంతం దంపతుల కుమారుడు సతీష్ తన వృత్తి పట్ల ఎంతో నిబద్ధత కలిగిన వ్యక్తి అని, సమాజంలో జర్నలిస్టులకు ఉండే బాధ్యతను ఆయన సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. నూతన దంపతులు సతీష్ - మాధవి నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు. ఒక ముఖ్య నాయకురాలు తమ ఇంటికి వచ్చి నూతన దంపతులను ఆశీర్వదించడంతో గడ్డం పుల్లారావు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జుజ్జురి వెంకన్నబాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు బొల్లుకొండ చెన్నారావు, కొనాకళ్ల శ్రీనివాస్, పానుగంటి లక్ష్మణ రావు, మొటూరి మోహన్,అరిపల్లి వెంకటేష్ గౌడ్ ( గోవింద్ ), జుజ్జురి సత్యనారాయణ, మాడి ముత్యాలరావు, మడకం ముత్యాలరావు, జీవనరావు, బుశీబోత్తుల చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పండుగ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలి

**- కొత్తగూడెం ఎమ్మెల్యే , సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**



కొత్తగూడెం,సూర్య (మేజర్‌న్యూస్)- ఉగాది పండుగ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆకాంక్షించారు. బుధవారం ఆయన భద్రాద్రి జిల్లా ప్రజలకు, నియోజకవర్గ ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి పులకించే ఈ వసంత కాలంలో ప్రారంభమయ్యే 'శ్రీ పరాభవనామ సంవత్సరం' రాష్ట్ర ప్రజలందరికీ పాడిపంటలతో పాటు సుఖసంతోషాలను అందించాలని కోరారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి జీవితంలోని కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలని నేర్పుతుందని, అదే స్ఫూర్తితో నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా తాను నిరంతరం శ్రమిస్తానని, తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేలా పండుగను జరుపుకోవాలని సూచించారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నట్లు ఆయన వివరించారు.

# సామాన్యుల జీవితాల్లో ఉగాది కొత్త వెలుగులు నింపాలి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- వచ్చే నూతన వసంతం సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రకృతిలో వచ్చే మార్పుల వలె సామాజిక వ్యవస్థలో కూడా సానుకూల మార్పులు రావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఆకాంక్షించారు. ఉగాది పండుగను పురస్కరించుకుని బుధవారం ఆయన మాట్లాడుతూ ఉగాది పచ్చడిలోని షడ్రుచులు జీవితంలోని కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలని నేర్పుతాయని, అదే స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తెలుగు జాతి గొప్ప సంస్కృతిని, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని, పండుగలు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా సోదరభావాన్ని పెంపొందించేవిగా ఉండాలన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆశిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

# త్రివేణి లో ఘనంగా ముందస్తు ఉగాది సంబరాలు

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలలో బుదవారం ముందస్తు ఉగాది సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతు ఉగాది యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలిపారు. ఉగాది పచ్చడిలోని షడ్రుచులు మానవజీవితంలోని వివిధ దశలను ప్రతిబింబిస్తాయని తెలిపారు. ఉగాది పచ్చడిలో వాడే పదార్థాలు ఔషధ గుణాలు కలిగి కఫ, వాత, దోషాలను హరిస్తాయని తెలపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు త్రివేణి పాఠశాలల డైరెక్టర్స్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి.సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య , ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కాసాని నాగశేష పద్మ

**-ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలి, -పాడిపంటలతో నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్ష**



**అశ్వారావుపేట, ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)-** తెలుగువారి నూతన సంవత్సరం 'క్రోధి' నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ నాయకురాలు కాసాని నాగశేష పద్మ నియోజకవర్గ ప్రజలకు మరియు అశ్వారావుపేట మండల వాసులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ, షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి లాగే ప్రజలందరి జీవితాలు కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ, ఉన్నతమైన లక్ష్యాలతో ముందుకు సాగాలని కోరారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని రైతాంగం ఈ ఏడాది సాగునీరు, పాడిపంటలతో కళకళలాడాలని, ప్రతి పేదవాడి ఇంట్లో కొత్త వెలుగులు నిండాలని ఆమె ఆకాంక్షించారు. అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన ఈ పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ప్రజలందరికీ మేలు జరగాలని కాసాని నాగశేష పద్మ తన సందేశంలో ఆకాంక్షించారు.

# నవోదయ ఎంట్రన్స్‌లో సత్తా చాటిన ఎక్స్ లెంట్ భాషా హై స్కూల్

**-17 వ ర్యాంకు సాధించిన వేదాన్సిక**



**మణుగూరు ఆర్ సి/పినపాక, సూర్య (మేజర్ న్యూస్)-** నవోదయ ఎంట్రన్స్ పరీక్షలో ఏడూళ్ల బయ్యారంలోని ఎక్స్ లెంట్ భాషా హై స్కూల్ విద్యార్థిని శేరు వేదాన్సిక అత్యంత ప్రతిభ కనబరచి 17వ ర్యాంకును సొంతం చేసుకొని, ఆరవ తరగతికి సీటు సాధించారని ఎక్స్ లెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ తెలిపారు. సీటు సాధించినందుకు పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందిస్తూ సత్కరించారు. ఈ సందర్భంగా ఎక్స్ లెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సాధారణ విద్యార్థులకు ఎంట్రన్స్ పరీక్షలలో సత్తా చాటేలా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ విద్యా సంస్థల డైరెక్టర్లు ఖాదర్ షరీఫ్, యాకూబ్ షరీఫ్, ముక్కు నరసారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థినీ కృతి ప్రీతిక రెడ్డికి శాలువాలతో ఘన సన్మానం

**-విద్యార్థినికి హర్షం వ్యక్తం చేసిన ఎంఈఓ నివేదిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరకా రామారావు**



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 18 :** స్థానిక కల్లూరు మున్సిపాలిటీ నిన్న ప్రకటించిన జవహర్ నవోదయ 6 వ తరగతి ప్రవేశ పరీక్షల ఫలితాలలో కల్లూరు ఎం.పి.పి.ఎస్ ప్రభుత్వ పాఠశాల నుంచి గడ్డం కృతి ప్రీతిక రెడ్డి జిల్లా స్థాయిలో ర్యాంక్ సాధించింది ఎంతో ప్రతిష్టాత్మకమైన నవోదయ విద్యాలయం పాలేరు లో ప్రవేశం పొందడం ఎంతో గర్వకారణం ప్రభుత్వ పాఠశాలలో విద్యన భ్యసిస్తూ ప్రవేటు పాఠశాలలకు ధీటుగా జిల్లా స్థాయిలో మంచి ర్యాంక్ సాధించిన ప్రీతిక మండల విద్యాశాఖధికారి పత్తిపాటి నివేదిత ముందు గా విద్యార్థినికి పుష్ప గుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు అందులో భాగంగా విద్యార్థిని తల్లిదండ్రులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయికి వెళ్లాలని,ఇలా విద్యార్థులను నవోదయ, గురుకుల, సైనిక్ పరీక్షలకు సిద్ధం చేపిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరకా రామారావు కి, రమాదేవి,మామిడాల వెంకటేశ్వరావు,అనితకుమారి,ఫణిశంకర్ రెడ్డి ను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పద్మ ఉపాధ్యాయులు కలిసి విద్యార్థినికి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపి బహుమతి ప్రధానం చేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరకా రామారావు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన గురువులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ విద్యార్థిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇన్‌స్పైర్ మానాక్ కార్యక్రమానికి ఎంపికైన ఏకలవ్య విద్యార్థులు




**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** భారత ప్రభుత్వ సైన్స్, టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలోని 'ఇన్‌స్పైర్ మానక్' కార్యక్రమానికి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ( ఈఎం ఆర్ఎస్ ) గుండాల విద్యార్థులు జె. భార్గవి, జి. జగదీష్ ఎంపిక కావడంతో ఆ పాఠశాల జిల్లాకు కీర్తిని తెచ్చి పెట్టిందని పాఠశాల ప్రిన్సిపల్ నితిన్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువతలో వినూత్న ఆలోచనలను పెంపొందించి, సైన్స్, పరిశోధన రంగాలలో వృత్తిని చేపట్టేలా ప్రోత్సహించడమే 'ఇన్‌స్పైర్ మానక్' కార్యక్రమం యొక్క లక్ష్యం అని అన్నారు. పాఠశాల కీర్తి కిరీటంలో మరో కలికితురాయిగా, ఈఎంఆర్ఎస్ గుండాలకు చెందిన మరో విద్యార్థిని టి. మానస ప్రతిష్టాత్మక జేఈఈ అడ్వాన్స్‌డ్ మెంటర్‌షిప్ కార్యక్రమానికి ఎంపికయ్యారని తెలిపారు. భారత దేశంలోని అత్యంత పోటీతత్వ పరీక్షలలో ఒకటైన జేఈఈలో విద్యార్థులు రాణించేందుకు, ప్రత్యేక కోచింగ్, విద్యాపరమైన అనుభవాన్ని అందించే ఈ మెంటర్‌షిప్, ఎన్ఇఎస్టిఎస్ మార్గదర్శకత్వంలో న్యూఢిల్లీలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ విజయాల పట్ల ఆయనతో పాటు సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఉత్తమ విద్యాసంస్థలకు ధీటుగా నాణ్యమైన విద్య అవకాశాలను కల్పించడమే తమ లక్ష్యమని అన్నారు.

# నిరుపేద వృద్ధులకు పండ్లు బియ్యం అందజేత

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** శ్రీ రామ మాతృ సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు సోమవారం రాత్రి బియ్యం పండ్లను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వియం బంజర్ ఎస్ ఐ కే వెంకటేష్ హాజరై బియ్యం మందిరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిరుపేదల మహిళలకు ఆయన అందజేశారు. సందర్భంగా శ్రీరామ మాతృ సేవా సమితి నిర్వాహకులు తుమ్మలపల్లి గ్రామానికి చెందిన ఎర్రగొర్ల ను ఎస్సై వెంకటేష్ అభినందించారు. నిరుపేదలను, ఒంటరి వృద్ధులను ఆదుకునేందుకు సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ మాతృసేవా సమితి సభ్యులు, దాతలు పాల్గొన్నారు.





# ముస్లింలకు రంజాన్ తోఫా కిట్లు పంపిణీ

**- పెద్దతండా కాంగ్రెస్ పార్టీ కిషోర్ ఆధ్వర్యంలో**





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు పెద్దతండ కాంగ్రెస్ పార్టీ కిషోర్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పెద్దతండ ఐదవ వార్డులో పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని, ముస్లిం సోదర సోదరీమణులకు తోఫాలు (ఆహార సహాయం) అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవసరమైన కుటుంబాలకు సహాయం చేయడం ద్వారా సామాజిక ఐక్యత, సోదరభావం, మానవత్వాన్ని పెంపొందించడం మా ప్రధాన లక్ష్యం. ప్రజల సంక్షేమమే మా ధ్యేయం అనే నిబద్ధతతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ అనిత రావడం జరిగింది.. ఈ కార్యక్రమానికి సహకరించిన వార్డ్ కౌన్సిలర్స్ ప్రసాద్, శివ దేవి , దివ్య , పుల్లుండ్ మరియు గ్రామ పెద్దలు మరియు కాంగ్రెస్ నాయకులు వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

# రంజాన్ నిత్యవసరాలు పంపిణీ చేసిన సాబీర్ పాషా,నయీమ్ ఖురేషి



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** మణ్డలపరిధిలో పెనగడపలోని జామియా మసీదులో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని నిరుపేదలకు టిఎస్ఆర్ ట్రస్ట్ రంజాన్ తోఫా నిత్యవసరాలను సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్ పాషా,రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి పంపిణీ చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులు సోదరీమణులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుగడప సర్పంచ్ కారం రాములు ఉప సర్పంచ్ గోరె బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కాసాని నాగశేష పద్మ

### -ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలి,-పాడిపంటలతో నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్ష

**అశ్వారావుపేట, ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)-**



తెలుగువారి నూతన సంవత్సరం 'క్రోధి' నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ నాయకురాలు కాసాని నాగశేష పద్మ నియోజకవర్గ ప్రజలకు మరియు అశ్వారావుపేట మండల వాసులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ, షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి లాగే ప్రజలందరి జీవితాలు కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ, ఉన్నతమైన లక్ష్యాలతో ముందుకు సాగాలని కోరారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని రైతాంగం ఈ ఏడాది సాగునీరు, పాడిపంటలతో కళకళలాడాలని, ప్రతి పేదవాడి ఇంట్లో కొత్త వెలుగులు నిండాలని ఆమె ఆకాంక్షించారు. అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన ఈ పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

రాబోయే రోజుల్లో ప్రజలందరికీ మేలు జరగాలని కాసాని నాగశేష పద్మ తన సందేశంలో ఆకాంక్షించారు.

# విద్యార్థినీ కృతి ప్రీతిక రెడ్డికి శాలువాలతో ఘన సన్మానం

### -విద్యార్థినికి హర్షం వ్యక్తం చేసిన ఎంఈఓ నివేదిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరకా రామారావు

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 18 :**

స్థానిక కల్లూరు మున్సిపాలిటీ నిన్న ప్రకటించిన జవహర్ నవోదయ 6 వ తరగతి ప్రవేశ పరీక్షల ఫలితాలలో కల్లూరు ఎం.పి.పి.ఎస్ ప్రభుత్వ పాఠశాల నుంచి గడ్డం కృతి ప్రీతిక రెడ్డి జిల్లా స్థాయిలో ర్యాంక్ సాధించింది ఎంతో ప్రతిష్టాత్మకమైన నవోదయ విద్యాలయం పాలేరు లో ప్రవేశం పొందడం ఎంతో గర్వకారణం ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తూ ప్రవేటు పాఠశాలలకు ధీటుగా జిల్లా స్థాయిలో మంచి ర్యాంక్ సాధించిన ప్రీతిక మండల విద్యాశాఖధికారి పత్తిపాటి నివేదిత ముందుగా విద్యార్థినికి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు అందులో భాగంగా విద్యార్థిని తల్లిదండ్రులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయికి వెళ్లాలని,ఇలా విద్యార్థులను నవోదయ, గురుకుల, సైనిక్ పరీక్షలకు సిద్ధం చేపిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరకా రామారావు కి, రమాదేవి,మామిడాల వెంకటేశ్వరావు,అనితకుమారి,ఫణిశంకర్ రెడ్డి ను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపా



ధ్యాయురాలు పద్మ ఉపాధ్యాయులు కలిసి విద్యార్థినికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి బహుమతి ప్రధానం చేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరకా రామారావు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన గురువులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ విద్యార్థిని ఆశీర్వధించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నవోదయ ఎంట్రన్స్‌లో సత్తా చాటిన ఎక్స్ లెంట్ భాషా హై స్కూల్

### -17 వ ర్యాంకు సాధించిన వేదాన్విక

**మణుగూరు ఆర్ సి/పినపాక, సూర్య (మేజర్ న్యూస్)-**



నవోదయ ఎంట్రన్స్ పరీక్షలో ఏడూళ్ల బయ్యారంలోని ఎక్స్ లెంట్ భాషా హై స్కూల్ విద్యార్థిని శేరు వేదాన్విక అత్యంత ప్రతిభ కనబరచి 17వ ర్యాంకును సొంతం చేసుకొని, ఆరవ తరగతికి సీటు సాధించారని ఎక్స్ లెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ తెలిపారు. సీటు సాధించినందుకు పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందిస్తూ సత్కరించారు.ఈ సందర్భంగా ఎక్స్ లెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సాధారణ విద్యార్థులకు ఎంట్రన్స్ పరీక్షలలో సత్తా చాటేలా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ విద్యా సంస్థల డైరెక్టర్లు ఖాదర్ షరీఫ్, యాకూబ్ షరీఫ్, ముక్కు నరసారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇన్‌స్పైర్ మానాక్ కార్యక్రమానికి ఎంపికైన ఏకలవ్య విద్యార్థులు

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-**




భారత ప్రభుత్వ సైన్స్, టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలోని 'ఇన్‌స్పైర్ మానక్' కార్యక్రమానికి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ( ఈఎం ఆర్ఎస్ ) గుండాల విద్యార్థులు జె. భార్గవి, జి. జగదీష్ ఎంపిక కావడంతో ఆ పాఠశాల జిల్లాకు కీర్తిని తెచ్చి పెట్టిందని పాఠశాల ప్రిన్సిపల్ నితిన్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువతలో వినూత్న ఆలోచనలను పెంపొందించి, సైన్స్, పరిశోధన రంగాలలో వృత్తిని చేపట్టేలా ప్రోత్సహించడమే 'ఇన్‌స్పైర్ మానక్' కార్యక్రమం యొక్క లక్ష్యం అని అన్నారు. పాఠశాల కీర్తి కిరీటంలో మరో కలికితురాయిగా, ఈఎంఆర్ఎస్ గుండాలకు చెందిన మరో విద్యార్థిని టి. మానస ప్రతిష్టాత్మక జేఈఈ అడ్వాన్స్‌డ్ మెంటర్‌షిప్ కార్యక్రమానికి ఎంపికయ్యారని తెలిపారు. భారతదేశంలోని అత్యంత పోటీతత్వ పరీక్షలలో ఒకటైన జేఈఈలో విద్యార్థులు రాణించేందుకు, ప్రత్యేక కోచింగ్, విద్యాపరమైన అనుభవాన్ని అందించే ఈ మెంటర్‌షిప్, ఎన్ఇఎస్టిఎస్ మార్గదర్శకత్వంలో న్యూఢిల్లీలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ విజయాల పట్ల ఆయనతో పాటు సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఉత్తమ విద్యాసంస్థలకు ధీటుగా నాణ్యమైన విద్య అవకాశాలను కల్పించడమే తమ లక్ష్యమని అన్నారు.

# నిరుపేద వృద్ధులకు పండ్లు బియ్యం అందజేత

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

శ్రీ రామ మాతృ సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు సోమవారం రాత్రి బియ్యం పండ్లను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వియం బంజర్ ఎస్ ఐ కే వెంకటేష్ హాజరై బియ్యం మందిరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిరుపేదల మహిళలకు ఆయన అందజేశారు. సందర్భంగా శ్రీరామ మాతృ సేవా సమితి నిర్వాహకులు తుమ్మలపల్లి గ్రామానికి చెందిన ఎర్రగొర్ల ను ఎస్సై వెంకటేష్ అభినందించారు. నిరుపేదలను, ఒంటరి వృద్ధులను ఆదుకునేందుకు సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ మాతృసేవా సమితి సభ్యులు, దాతలు పాల్గొన్నారు.





# ముస్లింలకు రంజాన్ తోఫా కిట్లు పంపిణీ

### - పెద్దతండా కాంగ్రెస్ పార్టీ కిషోర్ ఆధ్వర్యంలో

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**





రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు పెద్దతండ కాంగ్రెస్ పార్టీ కిషోర్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.పెద్దతండ ఐదవ వార్డులో పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని, ముస్లిం సోదర సోదరీమణులకు తోఫాలు (ఆహార సహాయం) అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అవసరమైన కుటుంబాలకు సహాయం చేయడం ద్వారా సామాజిక ఐక్యత, సోదరభావం, మానవత్వాన్ని పెంపొందించడం మా ప్రధాన లక్ష్యం.ప్రజల సంక్షేమమే మా ధ్యేయం అనే నిబద్ధతతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ అనిత రావడం జరిగింది..ఈ కార్యక్రమానికి సహకరించిన వార్డ్ కౌన్సిలర్స్ ప్రసాద్, శివ దేవి , దివ్య , పుల్చంద్ మరియు గ్రామ పెద్దలు మరియు కాంగ్రెస్ నాయకులు వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

# రంజాన్ నిత్యవసరాలు పంపిణీ చేసిన సాబీర్ పాషా,నయీామ్ ఖురేషి



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-**

మణ్డలపరిధిలో పెనగడపలోని జామియా మసీదులో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని నిరుపేదలకు టిఎన్ఆర్ ట్రస్ట్ రంజాన్ తోఫా నిత్యవసరాలను సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్ పాషా,రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీామ్ ఖురేషి పంపిణీ చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులు సోదరీమణులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుగడప సర్పంచ్ కారం రాములు ఉప సర్పంచ్ గోరె బాబు తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో ఘనంగా పంచాంగ శ్రవణం





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

త్రివేణి పాఠశాలలో ఉగాది పండుగ సందర్భంగా ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఉదయమే పాఠశాల ఆవరణలో పూజానంతరం పురోహితులు మరియూ గణితశాస్త్ర అధ్యాపకులు మరింగంటి కాశ్యపాచార్యులు పంచాంగ శ్రవణం చేయించారు. అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు ఉగాది పచ్చడి ప్రసాదంగా ఇచ్చారు ఈ సందర్భంగా పురోహితులు ఉగాది పండుగ యొక్క ప్రాశస్త్యం మరియు షడ్రుచులు ఏ విధంగా మానవ జీవితానికి ప్రతీకలుగా ఉంటాయి అనే అంశాలను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ఉగాది పండుగ మన పండుగలలో మొదటిదని ఉగాది పచ్చడి స్వీకరించడం ద్వారా జీవితంలో వచ్చే అన్ని ఒడిదుడుకులను సానుకూల దృక్పథంతో స్వీకరించి ఉన్నత మానవులుగా ఎదగాలని విద్యార్థుల పట్ల ఆయన ఆకాంక్షను వ్యక్తం ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ సంవత్సరం అందరి జీవితాలలో వెలుగులు నింపాలని,అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ,ఈ ఉగాది అందరి జీవితంలో అద్భుతమైన ఫలితాలను ఇవ్వాలని ఆకాంక్షిస్తూ అందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్ పోర్ట్ ఇంచార్జి సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గుంపళ్ళగూడెం పాఠశాల పేద విద్యార్థిని విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి మార్చ్18ఉః సింగరేణి మండల పరిధిలో గుంపెల్లగూడెం గ్రామం పంచా యతీ సర్పంచ్ గుగులోత్ క్రిష్ణవేణి వీరబాబు ఆధ్వర్యంలో ఈ రోజు గ్రామంలో సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రిచ్ ఔట్ లైఫ్ సెంటర్ సోషల్ ఎన్‌జీఓ సంస్థ తరఫున గ్రామానికి చెందిన నీరుపేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ మరియు జియామెట్రీ బాక్సులు అందజేసి విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొం దించేలా ప్రోత్సహిం చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శంకర్, వార్డ్ సభ్యులు నాగమణి, శారద,మలక్, పాఠశాల హెడ్ మాస్టర్, అంగన్‌వాడీ టీచర్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి తోడ్పడే ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

# శ్రీ చైతన్యోత్సవ్-26 పోస్టర్ ఆవిష్కరణ

**-పొన్నెకల్లు లో శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 25, 26 తేదీలలో నిర్వహించనున్న జాతీయస్థాయి టెక్నికల్ మరియు కల్చరల్ ఫెస్ట్**

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**






శ్రీ చైతన్యోత్సవ్ --26 పోస్టర్‌ను కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆకట్టుకునే నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ, కలర్స్ ఆఫ్ ఇన్నోవేషన్ ఁ కలర్స్ ఆఫ్ సెలెబ్రేషన్స్ అనే థీమ్‌తో రెండు రోజుల పాటు జరగనున్న ఈ వేడుకలో విద్య, వినోదం, సేవ అనే మూడు అంశాలను సమన్వయం చేస్తూ విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక, క్రీడా, సాంకేతిక ప్రతిభలను వెలికి తీసే వేదికగా ఈ ఉత్సవం నిలుస్తుంది అని, ఇది విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపా రు. కళాశాల డైరెక్టర్ శ్రీమతి శ్రీవిద్య మాట్లాడుతూ, ఈ శ్రీ చైతన్యోత్సవ్ --26 లో భాగంగా ప్రాజెక్ట్ ఎక్స్‌పో, బ్లడ్ డొనేషన్ క్యాంప్, అనాధాశ్రమాల సందర్శన,క్రీడలు,పోస్టర్ ప్రెజెంటేషన్, టెక్నికల్ క్విజ్, కోడింగ్ వంటి పోటీలు మరియు పలు సాంకేతిక మరియు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ శ్రీ చైతన్యోత్సవ్--26 ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవిన్యూ మంత్రివర్యులు పొంగి లేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, ఎంపీ రఘు రామిరెడ్డి , విద్యా రంగ ప్రముఖులు, సినీ రంగ ప్రముఖులు, సాఫ్ట్వేర్ సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ మరియు డీన్ డాక్టర్ వి. సుదర్శన్ , ఏవో వైశాలి , ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ , డిప్లొమా ఇన్‌చార్జి ప్రొఫెసర్ కృష్ణ ప్రసాద్ , వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ ప్రణతి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ చార్యులు, సురేష్, శ్రీకుమార్ తదితరులు, అలాగే అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి మృతి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



లంకపల్లి గ్రామంలో విషాదం నెలకొంది. ఆత్మయత్నానికి పాల్పడి ఒక వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామానికి చెందిన గన్ని శివ (35 కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది ఈనెల 14వ తేదీన గుర్తుతెలియని పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు. మృతుడు తండ్రి మారేశ్వర్ రావు విఎం బంజర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ ఐ కే వెంకటేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**



తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగా ంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ పరాభవ నామ సంవత్సర వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాలు గురువారం అంగరంగ వైభవ ంగా ప్రారంభం కానున్నాయి. బుధవారం ఆలయ కార్యాలయంలో జరి గిన విలేకరుల సమావేశంలో ఈవో కొత్తూరు జగన్మోహన్ రావు, చైర్మన్ ఉప్పల విజయదేవ శర్మలు మాట్లాడుతూ ఆలయంలో ప్రతి సంవత్సరం వల్లే శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు క్షేత్ర సంప్రదాయమైన ఋగ్వేద, వైదిక,స్మార్త, ఆగమ శాస్త్రానుసారం నవాహీక దీక్షతో జప, అర్చన, హోమాది సేవలతో ధార్మిక,ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహిం చినట్లు తెలిపారు. 19 తేదీ గురువారం నుండి 27వ తేదీ శుక్రవారం వరకు నవరాత్రి ఉత్సవంలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం కలస స్థాపన,20వ తారీకు శుక్రవారం ధ్వజారోహణం, 25వ తేదీ బుధవారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం సాయంత్రం ఐదు గంటలకు వకుళమాత స్టేడియం నిర్మాణ దాతలు తుళ్లూరు కోటేశ్వరరావు నిర్మల కుమారి దంపతులచే గ్రామ పెద్ద చెరువు వద్ద తేప్పోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. 27వ తేదీ శ్రీరామనవమి సందర్భంగా సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించి స్వామివారిని అమ్మవార్లను గ్రామసేవ నిర్వహించినట్లు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమయ్య, కృష్ణ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# అడవుల్లో వేట చట్ట విరుద్ధం

**- అడవి పందిని వేటాడిన వారిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు.**

**- అడవుల్లో అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలం తాళ్లపంట చెరువు వద్ద అవి పందిని వేటాడిన వేటగాళ్లను అటవీ అధికారులు వెంబడించి పట్టుకున్న విషయం పాఠకులకు విధితమే. ఈ ఘటనపై అటవీశాఖ అధికారుల ఒక ప్రకటన విడుదల చేశారు. తల్లాడ రేంజ్ తాళ్లపెంట బీట్ పరిధిలో మంగళవారం అక్రమంగా అడవిలోకి ప్రవేశించి వేటాడినట్టు విచారణలో వెల్లడైందని తెలిపారు. అడవి పందిని వేటాడారన్న సమాచారంతో ఫీల్డ్ సిబ్బంది సోదించి జంతువును తరలిస్తున్న సమయంలో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి అడవి పంది మాంసం, వేటకు ఉపయోగించిన పరికరాలను స్వాధీనం చేసుకొని వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించి మరి కొంత మంది ప్రమేయం ఉండొచ్చన్న అనుమానంతో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అడవుల్లో వేట చట్ట విరుద మని అడవిలో ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటవీ ప్రాంత సరిహద్దు గ్రామాలలో ఎటువంటి అనుమానాస్పద కార్యకర్తలు గమనించినట్లయితే వెంటనే అటవీ శాఖకు సమాచారం అందించాలని స్థానిక ప్రజలను కోరారు.

# ముస్లిం సోదరులకు రంజన్ తోఫా పంపిణి




కామేపల్లి:సూర్య మేజర్ న్యూస్

మండలంలోని ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చి న రంజన్ తోఫా లను కాంగ్రెస్ నాయకులు బుధవారం అందజేశారు. మండలంలోని పాతలింగాల గ్రామంలో రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి చేతుల మీదుగా పేద ముస్లిం లకు ఈ తోఫా కిట్లు పంపిణీ చేశారు. అలాగే మండలంలోని 9 మస్జిద్ లలో కూడా ముస్లిం మైనారిటీ సంఘం అధ్యక్షుడు సయ్యద్ ఇమామ్ ఆధ్వర్యంలో ఈ రంజాన్ తోఫా కోట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంరెడ్డి జగన్నాథ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలు వెంటనే అమలు చేయాలి

## – సత్తుపల్లి టౌన్ బీజేపీ డిమాండ్.




సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ సత్తుపల్లి టౌన్ శాఖ ఆధ్వర్యంలో సత్తుపల్లి తహసిల్దార్ కి మెమోరాండం సమర్పించబడింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి ప్రజల నమ్మకాన్ని పొందినప్పటికీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయకుండా సామాన్య ప్రజలను మోసం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. బూటకపు హామీలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తూ పాలన కొనసాగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీల అమలు విషయంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ క్రింది అంశాలను ప్రస్తావించారు. వృద్ధాప్య, వితంతు పెన్షన్లు రూ. 4000లకు పెంపురైతు భరోసా నిధులు తక్షణ విడుదల అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళు ఉచిత కరెంటు సరఫరా అమలు గ్యాస్ సబ్సిడీని లబ్ధిదారుల ఖాతాల్లో వెంటనే జమ చేయడం ఆడపిల్లల పెళ్లికానుకగా తులం బంగారం హామీ అమలు మహిళలకు రూ. 2500, నిరుద్యోగులకు రూ. 2000 ఆర్థిక సహాయం తక్షణ విడుదలకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడా నికి ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని గట్టిగా డిమాండ్ చేస్తూ ఈ మెమోరాండం సమర్పించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సత్తుపల్లి టౌన్ అధ్యక్షుడు బానోత్ విజయ్, జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ మిశ్ర, టౌన్ ప్రధాన కార్యదర్శి మందా శివ యాదవ్, ఉపాధ్యక్షులు ఆచంట సుబ్రహ్మణ్యం, కార్యదర్శి జోనబోయిన కార్తీక్ యాదవ్, నాగ మౌనిక, విశ్వనాథుల వంశీకృష్ణ చారి, తొర్లపాటి సాయి వర్ధన్, బట్టి శివ సాయి పాల్గొన్నారు.

# సన్న బియ్యం స్టాక్ పంపిణీ సకాలంలో జరిగేలా చూడాలి..

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**-బఫర్ గోదాంలకు అలాట్మెంట్ చేసిన జిపిఓలు, సంబంధిత అధికారులతో బియ్యం స్టాక్ పంపిణీపై సమీక్షించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**






సన్న బియ్యం స్టాక్ పంపిణీ సకాలంలో జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, బఫర్ గోదాంలకు అలాట్మెంట్ చేసిన జిపిఓలు, సంబంధిత అధికారులతో 3 నెలల బియ్యం స్టాక్ పంపిణీపై సమీక్షించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ నుంచి జూన్– 2026 వరకు గల 3 నెలల రేషన్ ను ఒకేసారి అందించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. మూడు నెలల రేషన్ సరఫరాకు సంబంధించి 12 బఫర్ గోదాములకు 12 మంది జిపిఓ లను ఇంచార్జి లుగా నియమించడం జరిగిందని, 3 నెలల రేషన్ లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు వీలుగా రేషన్ షాపుల వారీగా స్టాక్ పంపిణీ జరిగేలా చూడాలని అన్నారు. బఫర్ గోడౌన్ నుంచి స్టేజి 1 ద్వారా ఎం.ఎల్.ఎస్. పాయింట్ లకు రేషన్ సరఫరా సకాలంలో పంపిణి చేయాలని, మన జిల్లా అవసరాలకు 25 వేల మెట్రిక్ టన్నులు, ఇతర జిల్లాల కోసం పంపిణి చేసే బియ్యం క్వాంటిటీ కూడా సరిగ్గా ఉండేలా చూడాలని అన్నారు. బియ్యం పంపిణీ ప్రతి రోజూ ఉదయం 9 గంటలకు ప్రారంభం కావాలని అన్నారు. ఎం.ఎల్.ఎస్. పాయింట్ నుంచి రేషన్ షాపులకు బియ్యం తరలింపు కూడా ఉదయం 9 గంటలకు ప్రారంభించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. హమాలీలు సకాలంలో అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, ఎం.ఎల్.ఎస్. పాయింట్ ఇంచార్జి, స్టేజి 1 కాంట్రాక్టర్, గోడౌన్ ఇంచార్జి లు, జిపిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పండుగప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలి

**-అభివృద్ధి పథంలో మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుకుందాం**

**-మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ**

**వైరా సూర్య ఆర్సి :-**



వైరా మున్సిపాలిటీ ప్రజలందరికీ వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ పరాభావ నామ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు షడ్రుచుల సమ్మేళమైన ఉగాది పచ్చడి జీవితంలో కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలని నేర్పుతుందని అదే స్ఫూర్తితో వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రణాళిక బద్ధం గా ముందుకు వెళుతున్నట్లు డాక్టర్ కాప చంద్రకళ తెలిపారు ప్రజల సమస్యలు పరిష్కారమే పరమావధిగా తాను నిరంతరం శ్రమిస్తానని తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేలా పండుగను జరుపుకోవాలని సూచించారు నూతన తెలుగు సంవత్సరంలో ప్రజల కుటుంబాల్లో ఆర్థిక ఆరోగ్య సంతోషాలను నిలపాలని కోరుకుంటున్నట్లు చంద్రకళ మురళీ కృష్ణ తెలిపారు. ఈ కొత్త సంవత్సరం ఉగాదినుండి పరాభవ నామసం వత్సరమే అంతమాత్రాన ఏడాదంతా అపజ యాలు అవమానాలు వెంటాడుతాయని శంకి ంచడం కాదు ప్రభవ నుంచి అక్షయ వరకు కాలచక్ర భ్రమ్మంలో ఏదో ఒక దశలో ఎన్నో కొన్ని చేదు అనుభవాలు ఎదురవు తాయని అది సహజమని ఆ సవాళ్లను ఆత్మవిశ్వాసంతో అధిక మించమంటూ ప్రకృతి మనకు చేస్తున్న హితబోధ గానే భావించాలని ఆమె తెలిపారు. 60 ఏళ్ల కాల చక్రంలో పరాభవ 40వ సంవత్సరము అని పరాభవ అంటే మనలోని అహంకారాన్ని చెడు ఆలోచనలను ఓడించి విజయానికి పునాది వేసేది అన్నారు. ప్రకృతి పులకించే ఈ వసంతకాలంలో ప్రారంభమయ్యే శ్రీ పరాభవ నామ సంవత్సరం ప్రజలందరికీ పాడిపంటలతో పాటు సుఖసంతోషాలు అందించాలని కోరారు ఈ ఏడాది పుష్కలమైన వర్షాలతో పచ్చని పంటలతో వ్యవసాయ క్షేత్రాలు కళకళలాడాలని ఆమె తెలిపారు ప్రజలందరికీ శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# పామాయిల్ ఫ్యాక్టరీ పనులను పరిశీలన డాక్టర్ మట్టా



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

వేంసూరు మండలం కల్లూరుగూడెం లోని నిర్మాణం లో ఉన్న పామాయిల్ ఫ్యాక్టరీ పనులను బుధవారం నాడు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పరిశీలించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 100 కోట్ల రూపాయల వ్యయం తో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుండి అని సుమారు ఇప్పటివరకు 60% పనులు పూర్తి కావస్తున్నాయి అని ఆధునిక నూతన మలేషియా టెక్నాలజీ తో నిర్మాణం జరుగుతుంది అని తెలిపారు. వేంసూరు మండల రైతులకు పంటలు ద్వారా ఎంతో ఆదాయం వస్తుంది అని వేంసూరు మండలం లో మరియు కల్లూరుగూడెం ప్రాంత పరిసరాల్లో భూములు రేటు బాగా పెరిగాయి అని రైతులు సంతోషం గా వున్నారు అని తెలిపారు. పామాయిల్ ఫ్యాక్టరీ వలన ఏటువంటి కాలుష్యం జరగకుండా టెక్నాలజీ వాడాలి అని కాంట్రాక్టర్ కు సూచి ంచారు. కల్లూరు గూడెం పామాయిల్ ఫ్యాక్టరీ వలన ఉద్యోగ అవకాశాలు మరియు రోజువారి పనులు వేతనం దొరుకుతుందని అతి త్వరలో వేంసూర్ మండలంకు సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లు అందుతాయని వేంసూరు మండలం పంట పొలాలు సస్యశ్యామలం అవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు సోమిరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ గొర్ల సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు వెల్లి జగన్ మోహన్ రావు, గంగాధర్ రావు, కుక్కపల్లి శ్రీను, పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ సంబంధిత అధికారులు మరియు వెంసూరు మండల గ్రామ సర్పంచులు, రైతు సోదరులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసి వాస్తవ విషయాలు వెల్లడించి

**-నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని వినతి పత్రం**
**- వెలుగుమట్ల నిజ నిర్ధారణ కమిటీ**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖానాపురం లోని పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక కార్యాలయంలో వెలుగుమట్ల నిజ నిర్ధారణ కమిటీ మీడియా సమావేశం లో హాజరైన కమిటీ చైర్మెన్ ( హైకోర్టు రిటైర్డ్ జడ్జి ) జస్టిస్ చంద్ర కుమార్ , వైస్ చైర్మన్ ( రిటైర్డ్ ఆర్మీ మేజర్ ) మదన్ మోహన్ , తెలంగాణ విఠల్ మరియు కమిటీ సభ్యులు . ఈ సందర్భంగా జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ వెలుగుమట్ల భూదాన భూమిలో ఎవ్వరి ఇళ్ళు పోయాయో వాళ్లందరికీ అక్కడే పట్టాలు ఇవ్వాలి . అర్హులను తొలగించి అసలు లబ్దిదారులను గుర్తించి  పట్టాలివ్వాలి . ఇప్పటి వరకు ఇచ్చిన లబ్ధిదారులు అసలో నఖిలో తెల్చాలి . అడ్రెస్స్ ఇక్కడ లేని వాళ్లకు ఎక్కడో ఇస్తామనడం సరైనది కాదని అన్నారు . వెలుగుమట్ల భూదాన భూమిలో 100 గజాలు ఇవ్వాలి . ఒక్కో మంత్రికి ఎన్ని ఫార్మ్ హౌస్ లు , ఎన్నో గదుల విలాస వంతమైన ఇళు ్ళ లేవా... ? రాజ్యాంగ పరిది లో మంత్రులు పని చేస్తున్నారా...? మంత్రుల మాట విని తప్పులు అధికారులు చేయొద్దు . ప్రపంచంలోనే భారత దేశానికి మంచితనం అనే పేరున్నది . అంబేద్కర్ పుట్టిన నేల ఇది . మానవత్వం కు కేరాఫ్ భారత దేశం . రాజకీయ నాయకులు చేసే తప్పులకు అధికారులు బలి కావొద్దు . వాళ్ళు తప్పించుకుంటారు . మీరు బలి అవుతారు . కష్ట కాలంలో భాధితులకు భోజనాలు పెట్టిన వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదములు . ఇంకా పట్టాలు రానివారు లిస్ట్ తయారు చేసి పంపించండి . ఈ పోరాటంలో మాతో కలిసి వచ్చేవాళ్లు రావొచ్చు .  దుఃఖ పడకండి, ధైర్యం గా ఉండండి , మీ వెంట మేముంటాం అని భూదాన భూమి బాధితులతో అన్నారు . జిల్లా కలెక్టర్ ను కలిసి వాస్తవ విషయాలు వెల్లడించారు . నిజమైన లబ్దిదారులకు న్యాయం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో రిటైర్ మేజర్ ఆర్మీ మదన్ కుమార్ , పాలమూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ కుమారస్వామి , ఉస్మానియా యూనివర్సిటీ రాములు యాదవ్ , హైకోర్టు అడ్వకేట్ శ్రావణ్ , సీనియర్ జర్నలిస్టు తెలంగాణ విటల్ , సుంకర నరేష్ , నూర్జాన్ బేగం , ఇఫ్టు స్టేట్ వైస్  ప్రెసిడెంట్ అనురాధ , ఆర్ వి ఆర్ ప్రసాద్ , సీనియర్ జర్నలిస్ట్ ఇండియన్ ఎక్స్ప్రెస్ జర్నలిస్ట్ ఆకాష్ తదితరులు పాల్గొన్నారు .













# జిల్లా మండల అధికారులటప్రభుత్వా అనుమతులు లేకుండా అక్రమంగా మట్టితో రకాలు..

**– ప్రభుత్వానికి గండి కొడుతున్న ప్రైవేటు గుత్తేదారులు..**

**మైనింగ్ డిపార్ట్మెంట్ ఎక్కడ నిద్రపోతుంది!?**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి మార్చి18ఊ సింగరేణి మండలం లోని గుట్ట కింద గ్రామపంచాయతీ పరిధిలో గుట్టలను గుటకాయనమః. హద్దు అదుపు లేకుండా టిప్పర్లు ట్రాక్టర్లతో మట్టిని అక్రమంగా తరలిస్తున్న నాలుగు టిప్పర్లు స్వాధీనం కారేపల్లి,మార్చి 18:ఖమ్మం జిల్లా సింగరేణి(కారేపల్లి) మండల పరిధిలోని భాగ్యనగర్ తండా,గుట్ట కిందగుంపు శివారులో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న నాలుగు టిప్పర్ లారీలను బుధవారం స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా మైనింగ్ ఏడి సాయినాథ్ తెలిపారు.గత కొన్ని రోజులుగా గుట్టకిందగుంపు గ్రామ శివారులోని అడవి గుట్ట ప్రాంతంలో జేసీబీలతో తవ్వకాలు చేస్తూ అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్లు గ్రామస్తులు ఇచ్చిన సమాచారంతో రైడ్ చేసినట్లు చెప్పారు.మట్టిని తరలిస్తున్న నాలుగు టిప్పర్లను అదుపులోకి తీసుకొని కారేపల్లి పోలీస్ స్టేషన్కు తరలించినట్లు వెల్లడించారు.టిప్పర్లు మట్టి లోడుతో కారేపల్లి–ఇల్లెందు రోడ్డు మార్గం గుండా



వాహనదారులకు ఇబ్బందులు కలిగించేలా ప్రయాణిస్తున్నట్లు తెలిపారు. జిల్లా మండల అధికారులటప్రభుత్వాఊ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టితో రకాలు.. ప్రభుత్వానికి గండి కొడుతున్న ప్రైవేటు గుత్తేదారులు.. మైనింగ్ డిపార్ట్మెంట్ ఎక్కడ నిద్రపోతుంది!

వాహన యజమానులపై మైనింగ్ టెక్నికల్ అసిస్టెంట్ సంతోష్ తో కలిసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై బైరు గోపి కేసు నమోదు చేసినట్లు ఏడి పేర్కొన్నారు.

# రామోజీ తండా గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి

**– రికార్డులను తనిఖీ చేసిన ఎంపీఓ రవీంద్ర ప్రసాద్.**

**– ఇండ్ల పన్నుల వసూళ్లు 100కి 100 శాతం చేయాలని సెక్రటరీకి సూచించారు.**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి మార్చి 18 ఊమండల పరిధిలోని రావోజి తండ గ్రామపంచాయతీ రికార్డులను,పరిశీలించిన మండల పంచాయతీ అధికారి రవీంద్ర ప్రసాద్ తనికి చేయటం జరిగింది.ఇండ్ల పన్నుల వసూళ్లు 100కి 100 శాతం చేయాలని సెక్రటరీకి సూచించారు.రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకొని ఉండాలని ఆదేశించడం జరిగింది. వసూలు చేసిన పన్నులు ట్రెజరీ నందు జమ చేయాలని చెప్పటం జరిగింది.గ్రామపంచాయతీ,ట్రాక్టర్ ఇన్సూరెన్స్, రెన్యువల్ చేసిన, ఇన్సూరెన్స్ పత్రాలు, ట్రాక్టర్ డ్రైవర్ కు ఇవ్వడం జరిగింది. ట్రాక్టర్ కుసంబంధించిన అన్ని పత్రాలు, ఉంచుకోవాలని, జాగ్రత్తలు వహించాలని, ట్రాక్టర్ డ్రైవర్ కు చెప్పటం జరిగింది.99 రోజుల ప్రణాళిక రికార్డులు,ఆఫ్టర్ బిఫోర్ తయారు చేసి ఉంచుకోవాలని పంచాయతీ సెక్రెటరీ గారికి చెప్పడం జరిగింది. 99 రోజుల ప్రణాళికలో భాగంగా,మన గ్రామపంచాయతీ నుండి,చేయవలసిన పనులు,చేయాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో, సర్పంచ్ బి బాలు ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి, ఎంపీడబ్ల్యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్టెమ్స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్లో ఘనంగా 'ఉగాది' వేడుకలు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

స్థానిక శ్రీనగర్ కాలనీలో గల స్టెమ్స్పార్క్ రెజొనెన్స్ స్కూల్లో తెలుగు సంవత్సరాది (ఉగాది) వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. స్టెమ్స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్లో తెలుగు వారికి అత్యంత ప్రీతిపాత్రమైన తెలుగు సంవత్సరాది ఐన ఉగాది పండుగను విద్యార్థులు నూతన వస్త్రాలు ధరించి, మామిడి తోరణాలను తరగతి గదులకు అలంకరించి, నవ వసంతాన్ని స్వాగతిస్తూ షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని తమ స్నేహితులకు, ఉపాధ్యాయులకు పంచుతూ శుభాకాంక్షలు తెలుపుకుంటూ తమ స్వచ్ఛమైన మనస్సుతో ఆనందతన్మయత్వం చెందారు. చిరునవ్వులను చిందిస్తూ ఎంతో ఉత్సాహంగా కేరింతల నడుమ ఉగాది పండుగను జరుపుకోవడం జరిగింది, పంచాంగ శ్రవణం ఎంతో ఆకట్టుకున్నది.ఈ కార్యక్రమములో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు పాల్గొని మాట్లాడుతూ యుగానికి నాంది ఉగాది అంటూ ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పాడ్యమి నాడు ఎంతో భక్తిశ్రద్ధలతో తెలుగువారందరూ జరుపుకునే తొలి పండుగ అంటూ తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు ఆరు రుచుల కలయికతో ఉగాది పచ్చడి చేసి కుటుంబమంతా సేవించి, ఆ ఆరు రుచులను జీవితంలో వచ్చే కష్టసుఖాల కలయికగా భావించి ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొగల వ్యక్తిత్వాన్ని అలవాటు చేసుకోవాలి అని తెలియజేసారు. షడ్రుచుల మాదిరిగా రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్లో నాణ్యమైన విద్య,



క్రమశిక్షణ, వినయం, ఆటలు, సంగీతం, కంప్యూటర్ విద్యల జ్ఞానాన్ని అందిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా ఉన్నతమైన ప్రణాళికను నిర్వహిస్తున్నామంటూ మన పండుగలు సంస్కృతు మనం తెలుసుకోవాలంటూ వివరిస్తూ అందరికి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమములో డైరెక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని, ప్రతి విద్యార్థికి తమ జీవితంలో జయాపజయాలు, కష్టసుఖాలు, మంచి చెడులు ఉగాది పచ్చడిలోని ఆరు రుచుల సమ్మేళనం వలే ఉంటాయని పండుగ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి మండలంలో జాతీయ రహదారి 930కి భూసేకరణపై రైతుల ఆవేదన..

**–అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం..**

**– పోలంపల్లి పంచాయతీ పరిధి భూ నిర్వాసితులకు మంచి పరిహారం ఇవ్వాలి.. సర్పంచ్ హేమలత**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి మార్చి18ఊసింగరేణి మండలంలోని కొన్ని గ్రామాలలో నుండి జాతీయ రహదారి నిర్మాణానికి మూల సేకరణలో ప్రభుత్వం తలమును కలుగుతుంది. ఇప్పటికైనా రైతులకు మంచి పరిహారం ఇచ్చి వారిని కాపాడవలసిన అవసరం కూడా ఉన్నది. రైతులను మోసం చేసి ఏ ప్రభుత్వాలు మనుగడ సాగలేదు.హైదరాబాద్ వలిగొండ నుండి కొత్తగూడెం వరకు మంజూరైన జాతీయ రహదారి 930కి నేషనల్ హైవే పనుల్లో భాగంగా భూసేకరణ ప్రారంభమైంది.ఈ క్రమంలో కారేపల్లి మండల పరిధిలోని పోలంపల్లి నుండి టేకులగూడెం వరకు రైతుల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటోంది .అయితే,ప్రస్తుత మార్కెట్ ధర ఎకరానికి సుమారు 30 లక్షలు ఉన్నప్పటికీ,అధికారాలు కేవలం 11 లక్షల పరిహారం మాత్రమే నిర్ణయించడం వల్ల గిరిజన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారనిఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై పోలంపల్లి సర్పంచ్ దారావత్ హేమలత, మాజీ సర్పంచ్ ధారావత్ భద్రు నాయక్ ఆధ్వర్యంలో బుధవారం రైతులు ఖమ్మం ఆర్టీవో,అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రంసమర్పించారు.రైతులకు న్యాయం చేయాలని కోరగా,అదనపు కలెక్టర్ స్పందిస్తూ గిరిజన రైతులకు తగిన న్యాయం చేస్తామని హామీఇచ్చారు.ఈకార్యక్రమంలో రైతులు మల్చూర్,సుదీప్, సోమ్లరాందాస్, జరపల వీరన్న,రమేష్,రాజేష్, దేవా,బానోత్ హూసింగ్,పులి వీరన్న, లాల్ సింగ్,భద్రు దేవులాల్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎల్ఐఎఫ్ పద్ధతిలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పటల్లో వెన్నెముక సమస్యలకు మెరుగైన వైద్యం

**–మీడియా సమావేశంలో డాక్టర్ మధుకిరణ్**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పటల్ డాక్టర్ మధుకిరణ్ యార్లగడ్డ మాట్లాడుతూ ఖమ్మం ప్రాంతానికి చెందిన కందుల సూరమ్మ వయసు 55 సంవత్సరాలు అత్యంత తీవ్రమైన వెన్నుపూస నొప్పితో బాధపడుతూ హాస్పిటల్ కు వచ్చిందని వెంటనే ఎక్స్రే తీసి ఎం ఆర్ ఐ స్కానింగ్ చెయ్యగా వెన్నుపూస ముందుకు జారి నరాలు బలహీనతగా మారాయని గుర్తించి ఆమెకు చాలా మెరుగైన పద్ధతి లో టి ఎల్ ఐ ఎఫ్ ( ట్రాన్స్ఫర్నల్ లంబా ఇంటర్ బాడీ ఫీజనల్ సర్జరీ ) ని చేసి జారిన వెన్నుపూసను యధావిధి స్థానానికి తీసుకొచ్చి ఫిక్స్ చేశామని అన్నారు . ఈ సర్జరీలో నరాలు డ్యామేజ్ అయే పరిస్థితులు ఏర్పడతాయి సమ్ టైం ఆ నరాల్లో ఉండే బలం తగ్గిపోతుందని అన్నారు . ఎక్కువ శాతం ఒంగి లేదా బరువు పనులు చేసే వారికి ఈ సమస్య వస్తుందని దీనివలన డే బై డే పనులు చేసుకోవడానికి చాలా ఇబ్బందులు పడతారని పేర్కొన్నారు . అత్యంత క్లిష్టమైన వెన్నెముక సమస్యల పరిష్కారంలో కూడా డాక్టర్ మదుకిరణ్ ఎంతో నమ్మకమైన వైద్యులు . గతంలో విఫలమైన సర్జరీలను సరిచేయడం ( రివషన్ సర్జరీస్ ) , వెన్నెముకలో పలుచోట్ల ఎముకలను అతికించడం (మల్టీ – లెవెల్ ఫ్యూషన్స్) , తీవ్రమైన వెన్నెముక గాయాలు మరియు కణితుల (తుమర్స్ ) వంటి కేసులను ఆయన సమర్ధవంతంగా నిర్వహిస్తారు .

ఆపరేషన్ కంటే ముందే కంప్యూటర్ సహాయంతో చేసే ప్లానింగ్, ఆపరేషన్ సమయంలో నరాలకు హాని జరగకుండా చూసి 'న్యూరో–మానిటరింగ్' వంటి పద్ధతుల ట్రీట్మెంట్ చేస్తారన్నారు .సంక్లిష్టమైన వెన్నెముక వైకల్యాల శస్త్రచికిత్స సవరణ మినిమల్లీ ఇన్వాసివ్ స్పైన్ కెర్లో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతున్నారు . సింగపూర్లోని ఎన్ యూ ఎహెచ్ తో సహా ప్రముఖ అంతర్జాతీయ సంస్థలలో శిక్షణ పొంది స్కోలియోసిస్ సవరణ , మోషన్ ప్రిజర్వింగ్ వెన్నెముక ప్రక్రియలు మరియు నొప్పిని, కోలుకునే సమయాన్ని శస్త్రచికిత్స ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించే హై–ప్రిసిషన్ మినిమల్టీ ఇన్వాసివ్ టెక్నిక్స్లో చేసిన కృషికి విస్తృత గుర్తింపు పొందారు . ఈ కార్యక్రమంలో శ్రీధర్ రావు , బాలకృష్ణ , నాగార్జున పాల్గొన్నారు

# వెలుగుమట్ల భూదాన్ బాధితులకు 'హైకోర్టు' తీర్పుతో ఊరట

**– ఇది ఖమ్మం జిల్లా బిజెపి కార్యకర్తల విజయం: దేవకి వాసుదేవరావు**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం జిల్లా వెలుగుమట్లలోని భూదాన్ భూములపై గౌరవ హైకోర్టు ఇచ్చిన తీర్పు అణగారిన పేదల విజయమని, కాంగ్రెస్ ప్రభుత్వ అహంకారానికి ఇది చెంపపెట్టు అని బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు పేర్కొన్నారు. హైకోర్టు వెలువరించిన తీర్పుపై ఆయన స్పందిస్తూ, బాధితులకు న్యాయం చేసిన న్యాయస్థానానికి కృతజ్ఞతలు తెలిపారు.వెలుగుమట్లలో పేదల ఇళ్లను అక్రమంగా కూల్చివేసిన నాటి నుండి భారతీయ జనతా పార్టీ బాధితుల పక్షాన నిలిచిందని వాసుదేవరావు గుర్తుచేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు , ఎంపీ ఈటల రాజేందర్ , జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ స్వయంగా సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితులకు అండగా నిలిచారు. అదేవిధంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎప్పటికప్పుడు స్థానిక సమస్యలను తెలుసుకుంటూ, "నేనున్నాను" అని భరోసా కల్పిస్తూ బాధితులకు భరోసా కల్పించారు. క్షేత్రస్థాయిలో బిజెపి చేసిన ఉధృత పోరాటాల ఫలితంగానే ఈరోజు బాధితులకు న్యాయం జరిగిందని దేవకి వాసుదేవ రావు స్పష్టం చేశారు.భూదాన్ భూముల్లో ఇళ్లు కోల్పోయిన వారందరికీ తిరిగి ఇళ్లను నిర్మించి ఇవ్వాలని, వారికి ఇంటి స్థలంతో పాటు ఇళ్లను మంజూరు చేయాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మార్వో, ఆర్డీవో జిల్లా కలెక్టర్లు కోర్టు తీర్పును అనుసరించి బాధితులకు సత్వరమే న్యాయం చేయాలన్నారు.పేదల గొంతుకగా నిలిచిన బిజెపి నాయకులపై ప్రభుత్వం పోలీసులను ప్రయోగించిందని, ఆనాడు బాధితులకు అండగా వెళ్ళిన తనపై కూడా పోలీసులు అమానుషంగా దాడి చేశారని వాసుదేవరావు గుర్తుచేశారు. పోలీసుల దాడిలో దెబ్బలు తగిలినా వెనకడుగు వేయకుండా పేదల కోసం పోరాడామని, నేడు కోర్టు తీర్పుతో ఆ శ్రమకు ఫలితం దక్కిందని ఆయన పేర్కొన్నారు.వెలుగుమట్లలోని సర్వే నంబర్



147, 148, 149లలో ఉన్న భూములు భూదాన్ భూములని రికార్డులు చెబుతున్నా, కాంగ్రెస్ నాయకులు తమ రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం వాటిని ప్రభుత్వ భూములుగా చిత్రీకరించి పేదల ఇళ్లను కూల్చివేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మంత్రులు నాయకులు కబ్జా చేసిన భూములపై హైకోర్టు యధాస్థితి (స్టేటస్-- కో) కొనసాగించాలని ఆదేశించ డాన్ని ఆయన స్వాగతించారు .ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తన తప్పును తెలుసుకుని, కోర్టు ఆదేశాల మేరకు బాధితులకు అన్ని సౌకర్యాలతో కూడిన ఇళ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో కూడా తెలంగాణలో ఎక్కడ పేదలకు అన్యాయం జరిగినా భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని, ప్రజా వ్యతిరేక విధానాలపై బిజెపి పోరాటం కొనసాగుతుందని దేవకి వాసుదేవ రావు స్పష్టం చేశారు.

# ఈ మహిళా సర్పంచ్ అందరికీ ఆదర్శం..

**– వీధుల్లో జిగేల్ మంటున్న విద్యుత్ దీపాలు**

**– మహిళలు కేవలం వంటింటికి మాత్రమే పరిమితం అనే మాటలకు స్వస్తి చెప్తూ ఇప్పుడు అందరి మన్నను పొందుతున్న ఎర్రగడ్డ గ్రామ సర్పంచ్ నల్లమల్ల కీర్తి.**

**తిరుమలాయపాలెం,సూర్య మేజర్ న్యూస్:-**



తాను సేవ చేయడమే కాదు, మిగతా వారిని అభివృద్ధిలో భాగస్వామ్యం చేయించి అందరి తలలో నాలుకలా ఉంటున్న. ఖమ్మం జిల్లా తిరుమల యపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామ సర్పంచ్ నల్లమల్ల కీర్తి ఇప్పుడు అందరి మన్ననసు పొందుతున్నారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవ అభ్యర్థిగా ఎన్నికయ్యారు . తన మామ గారైన నల్లమల్ల ప్రతాప్ గారి ఆశీర్వాదంతో రాజకీయ ప్రవేశం చేసిన నల్లమల్ల కీర్తి , పదవి చేపట్టిన నాటి నుంచి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలోని ప్రధాన సమస్యలను దశలవారిగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లడంపై స్థానికంగా అందరి ప్రశంసలు అందుకునేలా చేస్తోంది. మొదట గ్రామంలో మౌళిక సదుపాయాలపై దృష్టి సాధించారు .. గ్రామంలో ఎస్సీ కాలనీలో గత కొన్ని ఏళ్లుగా నెలకొన్న నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించారు.డ్రైనేజ్, ఉపాధి హామీ పనులు,వీధి దీపాలు, గ్రామ పాఠశాల పనితీరు, అంగన్ వాడీ కేంద్రం నిర్వాహణ వంటి వాటిపై ఫోకస్ పెట్టి నిరంతరం పర్యావేక్షిస్తున్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోతున్నారు ఈ సందర్భంగా ఎర్రగడ్డ గ్రామపంచాయతీ నూతన సర్పంచి నల్లమల్ల కీర్తి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు కూడా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఉత్తమ గ్రామపంచాయతీగా నిలపడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

## వెంకట్రావు బౌతికాయానికి నివాళ్ళర్పించిన..

**కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి మార్చి 18ఊమండల పరిధిలోని దుబ్బతండ గ్రామ మాజీ సర్పంచ్ పొంగులేటి అనుచరుడు గూగులోతు సంతోష్ నాయక్ మేనమామ బానోతు వెంకట్రావు నిన్న అనారోగ్యంతో .మృతి చెందినారు. ఈ రోజు మేకల తండా గ్రామంలో వెంకట్రావు బౌతికాయానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు పూలు వేసి నివాళ్ళర్పించారు.కార్యక్రమంలో గూగులోతు సంతోష్ నాయ ఇన్ఆవుల ఆవుల సాగర్.భుక్య మోహన్.భుక్య గణేష్.రవీందర్ .హనుమాన్.రామదాసు.తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి కేంద్రంలో రంజాన్ పండుగ సందర్భంగా జమా మసీద్ లో ఇఫ్తార్ విందు..

**అధికారులు ఏర్పాటు..**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి మార్చి 18ఊఊసింగరేణి కేంద్రంలోని జమా మసీదులో ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది. పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును పంచాయతి రాజ్ సింగరేణి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్ సింగరేణి గ్రామ సర్పంచ్ మేదర టోని పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు నెహ్రూ,నిరంజన్ సంతోష్ చరణ్ చరణ్ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు షఫీ సర్దార్ తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరికీ పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు

**-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున ఖమ్మం జిల్లా ప్రజలందరికీ , జిల్లా కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు, అభిమానులకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ తెలుగు నూతన సంవత్సరం లో రాష్ట్రం, కుటుంబాలు సమృద్ధిగా, సంతోషంగా, ఐక్యంగా ముందుకు సాగాలని ఆశిస్తున్నామని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ఎల్లప్పుడూ నిబద్ధతో ఉంటుందని, గాంధీజీ ఆదర్శాల మార్గంలో మనందరికీ ఆరోగ్యం, సమృద్ధి, శాంతి కలగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.ఉగాది పచ్చడి తీపి లాంటి కొత్త ఆశలు, అవకాశాలు ప్రతి ఒక్కరి జీవితాల్లో నిండి ఉండాలి అని ఆకాంక్షించారు.

## 26వ డివిజన్ సుగ్గులవారి తోటలో రమజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



కార్యక్రమానికి ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ గారు హాజరై, ప్రభుత్వం ముస్లిం సోదరీమణులకు అందజేస్తున్న రమజాన్ తోఫాను తమ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రమజాన్ పర్వదినం పరస్పర సౌహార్దం, సేవాభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. ముస్లిం మహిళలకు తోఫాలు అందజేస్తూ వారి ఆనందాన్ని పంచుకున్నారు.అనంతరం ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, శాంతి, సుఖసంతోషాలు అందరికి కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, రామయ్య, బుజ్జి, వల్ల బుజ్జి ప్రసాద్, పాల్గొన్నారు.



# పెన్షనర్లు ఉద్యమానికి సిద్ధం కండి!

**–మార్చి 25 న పెన్షనర్ల నిరసనలు**

**–ఎస్జిపిఏటి కార్యదర్శి మేరిఏసుపాదం**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

పెన్షనర్ల అస్తిత్వానికే పెనుముప్పుగా ఉన్న కేంద్రప్రభుత్వ నల్లచట్టానికి వ్యతిరేకంగా పెన్షనర్లు ఉద్యమానికి సిద్ధం కావాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి)రాష్ట్ర కార్యదర్శి మేరిఏసుపాదం పిలుపిచ్చారు. గత సంవత్సరం పార్లమెంట్ ఆమోదం పొందిన పెన్షన్ వాలిడేషన్ ఆక్ట్ పెన్షనర్ల పాలిట మృత్యుపాశం లాంటిదని, ఈ చట్టానికి వ్యతిరేకంగా మార్చి 25న దేశవ్యాపితంగా జిల్లా కేంద్రాలలో నిరసన ప్రదర్శనలు చేయాలని ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ (ఎఐఎస్ పి యఫ్) పిలుపిచ్చిందని మేరిఏసుపాదం తెలిపారు.బుధవారం నాడు కృషిభవన్ లో జరిగిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి) ముఖ్యకార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య అధ్యక్షతన జరిగింది. పెన్షనర్ల ఉద్యోగవిరమణ బకాయిలు సత్వర చెల్లింపు, పెండింగ్ డిఎ మంజూరు చేసి పెన్షనర్లకు ఏక మొత్తంగా చెల్లించాలని, ఈహెచ్ఎస్ స్కీమ్ ను ఈహెచ్పిఎస్ గా మార్చి పెన్షనర్ల సంఘాల నుండి




ఆరుగురికి ప్రాతినిధ్యం కల్పించాలని, పెన్షనర్ల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రత్యేక డైరక్టరేట్ ఏర్పాటు చేయాలని, పిఆర్సి ని సత్వరం ఆమోదించి అమలుచేయాలని, మార్కెట్ కమిటీ మరియు గ్రంథాలయం పెన్షనర్లకు ట్రెజరీ ద్వారా పెన్షన్లు చెల్లించాలని తమ సంఘం కోరుతున్నట్లు పరిశపుల్లయ్య తెలిపారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి రాయలరవికుమార్, ఆర్థిక కార్యదర్శి గుర్రాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు పెదమళ్ళ సత్యనారాయణ, ఊడుగు వెంకటేశ్వర్లు, జల్లా వెంకటేశ్వర్లు,తాడి అంజలి,కనపర్తినాగప్రసాద్, ఊడుగు సుధాకర్, వీరభద్రరావు, చీదిరాల వెంకటేశ్వరావు, వెచ్చారామకృష్ణ, పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో ట్రైబల్ వెల్ఫేర్ అధికారుల నిర్లక్ష్యం

**– ఖమ్మం జిల్లా డిడి, ఏటీడీఓ లను సస్పెండ్ చేయాలి**

**–గిరిజన కమిషనర్‌కు యూఎస్ఎఫ్ఐ వినతి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలో ట్రైబల్ వెల్ఫేర్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో విద్యార్థుల భద్రత ప్రమాదంలో పడుతోందని యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొట్ల సాగర్ ఆరోపించారు. జిల్లా గిరిజన శాఖలో నెలకొన్న పలు సమస్యలపై తెలంగాణ రాష్ట్ర గిరిజన కమిషనర్ సంతోష్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ముదిగొండ మండలం వల్లభి ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న శ్వేత అనే విద్యార్థిని పాఠశాల హెడ్‌మాస్టర్, హాస్టల్ సిబ్బంది వేధింపుల కారణంగా ఐరన్ టాబ్లెట్లు తీసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటనపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ సిబ్బంది, ఏఎన్ఎం ప్రాథమిక చికిత్స అందించినప్పటికీ టాబ్లెట్లు తీసుకున్న విషయం తల్లిదండ్రులకు తెలియజేయకుండా విద్యార్థిని ఇంట ికి పంపించారని ఆరోపించారు. తరువాత ఆరోగ్యం క్షీణించడంతో తల్లిద ండ్రులు ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమ ంగా ఉండటంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లారని తెలిపారు. అక్కడ చికిత్స పొందుతూ శ్వేత మృతి చెందిందని



పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన పాఠశాల హెడ్‌మాస్టర్, సంబంధిత ఏటిడిఓపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ డీడీ విజయలక్ష్మి హాస్టళ్లపై పర్యవేక్షణలో విఫలమయ్యారని, ఏటిడిఓ నెలవారీ సమావేశాలు కూడా నిర్వహించడం లేదని విమర్శించారు. హాస్టళ్లలో సమస్యలపై కనీస అవగాహన కూడా లేదని పేర్కొన్నారు. విద్యార్థి సంఘం తరఫున పలుమార్లు సమస్యలు వెల్లడించినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని యూఎస్ఎఫ్ఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. డీడీపై తక్షణ చర్యలు తీసుకుని విధుల నుంచి తొలగించాలని కోరారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో వేడుకగా తెలుగు సంవత్సరాది ఉగాది







**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో తెలుగు సంవత్సరాది పర్వదినం శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకలు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు పంచకట్టు, చీరకట్టు, లంగా ఓని తెలుగు సాంప్రదాయ దుస్తులలో మురిసిపోయారు. తొలుత సూర్య భగవానుడికి, ప్రకృతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం షడ్రుచులతో ఉగాది పచ్చడి తయారు చేశారు. అనంతరం విద్యార్థులందరికీ ఉగాది పచ్చడి అందించారు. పాఠశాలను సాంప్రదాయకరంగా మామిడాకులు, కొబ్బరాకులతో శోభాయ మానంగా తీర్చిదిద్దారు. అనంతరం పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తెలుగు సాంప్రదాయ పర్వదినాలలో ఉగాది పర్వదినం తొలి రోజులలో వచ్చే పర్వదినమని, ఈ పర్వదినాన్ని తెలుగు సంవత్సరాదిగా తెలుగు లోగిళ్లలన్నింటిలో జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ పర్వదినం రోజు నాటికి ప్రకృతి మాత నూతన శోభను సంతరించుకుంటుందని తెలిపారు. ఈ తెలుగు సంవత్సరాదిని శ్రీ పరాభవ నామ తెలుగు సంవత్సరంగా పిలుస్తారు. 60 సంవత్సరాల తెలుగు సంవత్సరాల లో 33వ తెలుగు సంవత్సరం ఈ పరాభవనామ తెలుగు సంవత్సరాన్ని ప్రస్తుతం జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. తెలుగువారి కుటుంబాలు అన్నింటిలో నూతన శోభ వెల్లివిరియాల అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించిన శ్రీ చైతన్య స్కూల్







**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

శ్రీ చైతన్య స్కూల్, మామిల్లగూడెం బ్రాంచ్‌లో ఉగాది వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో హాజరై పండుగ వాతావరణాన్ని మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. ఉపాధ్యాయులు ఉగాది పచ్చడి ప్రాముఖ్యతను, పండుగ విశిష్టతను వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలుగు సంప్రదాయా లను విద్యార్థులకు పరిచయం చేయడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ వేడుకల ద్వారా విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు పెంపొందుతా యని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి, హై స్కూల్ డీన్ ఉమా, ప్రైమరీ ఇన్‌చార్జ్ రేణుక, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ గీత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమంగా ప్లాట్లను విక్రయిస్తూ మోసం చేస్తున్న నిందుతుడు అరెస్ట్

**: ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్**

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

2024 ఫిబ్రవరి 19న పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామంలో ప్లాట్లు ఉన్నాయని, అవి అమ్ముతానని నమ్మించి కోయచలక రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 192 ప్లాట్ నెంబర్ 794 నందు గల 75 గజాల స్థలం తనదే అని నమ్మించి మూడు లక్షల పదివేల రూపాయలు (=o.3,1 0,000/-) లకు అమ్మిన పువ్వాడ ఉదయ నగర్ గ్రామం రఘునాథ పాలెం మండలానికి చెందిన కాంపాటి రవి పై కాలంగి జీజఖ సాల్మన్ రాజు అనే పిర్యాది 2024 సంవత్సరంలో ఎక్కడైనా ఒక ఫ్లాటు కొనుక్కోవాలి అని అనుకుంటున్న తరుణంలో పువ్వాడ ఉదయ నగర్ గ్రామం రఘునాథపాలెం మండలానికి చెందిన కాంపాటి రవి అను అతను పరిచయం అయి తనకి పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామంలో ప్లాట్లు ఉన్నాయని,అవి అమ్ముతాను అని చెప్పగా నిజమే అని నమ్మి కోయచలక రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 192 ప్లాట్ నెంబర్ 794 నందు గల 75 గజాల స్థలాన్ని తనదే అని నమ్మించి మూడు లక్షల పదివేల రూపాయలు (=o.3,10,000/-) లకు అమ్మగా తేదీ 19.02.2024న అట్టి డబ్బులను మొత్తం చెల్లించగా కాంపాటి రవి ఒక స్థిరాస్థి విక్రయ అగ్రిమెంటును ఎ.దుర్గయ్య్,.క్రిష్టఫర్ అను ఇరువురు సాక్షులుగా ఉండి పిర్యాది క్రయం పొందినట్లుగా,కాంపాటి.

రవి విక్రయించినట్లుగా అగ్రిమెంట్ రాసి ఇచ్చి అట్టి ప్లాట్ కు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ ను ఒక నెల రోజుల్లో ఇస్తానని చెప్పినాడు. అప్పటి నుండి నాకు అట్టి ప్లాట్ కు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు ఇవ్వడం లేదు. నాకు అనుమానం వచ్చి తెలుసుకొనగా కాంపాటి రవి పిర్యాదికి అమ్మిన ఫ్లాటు తనది కాదని అట్టి ప్లాట్ ను మోసపూరితంగా నాదే అని పిర్యాదికి మాయ మాటలు చెప్పి నా వద్ద నుండి డబ్బులు తీసుకున్నాడని తెలిసి, పిర్యాది తన డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరగా రేపు ఇస్తా,మాపు ఇస్తా అని కాలయాపన చేస్తుండగా పిర్యాది పెద్ద మనుషుల సమక్షంలో గట్టిగా అడగగా తేదీ 16.03.2026 న మీ డబ్బులు మీకు ఇస్తానని చెప్పినాడని, అందుకుగాను పువ్వాడ ఉదయ నగర్ గ్రామం వెళ్లి డబ్బులు అడగగా సదరు కాంపాటి.రవి నేను డబ్బులు ఇవ్వను ఏమి చేసుకుంటావో చేసుకో అని బెదిరించినాడని,గతంలో కూడా రవి, కొంతమంది వ్యక్తులు ఒక ముఠాగా ఏర్పడి ప్రభుత్వ ప్లాట్లను తమవి గా చూపించి ఈ విధంగానే మోసపూరితంగా అమ్మి అమాయక ప్రజలను మోసం చేసినారని, గతంలో కూడా రవి పై ఈ విధమైన చీటింగ్ కేసులు చాలా ఉన్నాయని తెలిసింది. కావున ఈ విధంగా తనది కాని ప్లాట్ ను తనదిగా నాకు చూపించి మాయమాటలు చెప్పి న కాంపాటి రవి పై భాదితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడునీ ఈ రోజు రిమాండ్ చేసి జైలు కు పంపినట్లు రఘునాథపాలెం ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్ తెలిపారు.

# రైతాంగ సమస్యల పరిష్కారంలో విఫలమైన ప్రభుత్వం

**-మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలి**
**-రుణమాఫీ విషయంలో మాట తప్పిన సర్కార్**
**-ధరణికి నకలుగా మారిన భూ భారతి**
**-రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం**
**-కలెక్టరేట్ వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన**




ఖమ్మం: సూర్య మేజర్ న్యూస్:



రైతాంగ సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. రైతులకు ఇచ్చిన ఏ హామీని ఈ ప్రభుత్వం అమలు చేయలేదని ఆయన తెలిపారు. ప్రభుత్వ ధోరణి మారకపోతే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ బుధవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించారు. కలెక్టరేట్లోకి వాహనాలు పోకుండా అడ్డుకున్నారు. పెద్ద ఎత్తున రైతులు నినాదాలు చేశారు. ఆందోళనను ఉద్దేశించి బాగం హేమంతరావు మాట్లాడుతూ కేసిఆర్ బాటలోనే తెలంగాణ ప్రభుత్వం రైతాంగ విషయంలో పయనిస్తుందన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ లో పత్తి పంట దెబ్బతిన్న తర్వాత రైతులు రెండవ పంటగా మొక్కజొన్నను సాగు చేశారని రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 12 లక్షల ఎకరాల్లో మొక్కజొన్నను సాగు చేశారని ఆయన తెలిపారు. ప్రభుత్వ వైఖరి కారణంగా మొక్కజొన్నపై రైతుల ఆశలు ఆడి ఆశలయ్యాయని మొక్కజొన్నకు మద్దతు ధర రూ. 2400 ఉండగా ఎగుమతులు నిలిచిపోవడం, మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయకపోవడంతో క్వింటాకు రూ.1200 నుంచి రూ.1300లకు మాత్రమే ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం మార్క్ఫెడ్ను రంగంలోకి దించి రూ.2400 చొప్పున కొనుగోలు చేయాలన్నారు. రైతు భరోసా విషయంలో కాంగ్రెస్ సర్కార్ మాట తప్పిందని ఇప్పటికే రైతు భరోసాకు సంబంధించి ఒక సీజన్ తప్పించిందని ఇప్పుడు మార్చి వచ్చిన రైతు భరోసా డబ్బులు వేయలేదని 22 నుంచి వేస్తామని చెబుతున్నా దశల వారీ అంటున్నారని అంతిమంగా ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పడం లేదని హేమంతరావు తెలిపారు. పెట్టబడికి అందించాల్సిన సాయం వ్యవసాయం ముగిసిన తర్వాత అందిస్తారా అని ఆయన ప్రశ్నించారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ప్రభుత్వం కాకి లెక్కలు చెబుతూ రుణమాఫీ పూర్తయిందని ప్రకటించడం శోచనీయమన్నారు. రెండు లక్షలు పైబడిన సొమ్మును రైతులు చెల్లిస్తే రెండు లక్షల రూపాయలను ప్రభుత్వం చెల్లిస్తుందని మంత్రులు ప్రకటించారని కానీ ఇంత వరకు ఆ పని చేయకుండానే రుణమాఫీ పూర్తయిందని ఎలా ప్రకటిస్తారని హేమంతరావు ప్రశ్నించారు. పంటల బీమాను అమలు చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఐదు సీజన్లు గడిచినా పంటల బీమాను అమలు చేయలేదని ఆయన తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్ నుంచైనా పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భూ భారతి ధరణికి నకలుగా మారిందని 9.25 లక్షల కేసులు పెండింగ్లో ఉన్నాయని రైతులు పట్టాదారు పాసుపుస్తకాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిసిఎల్ఎ నిబంధనలు సాదా బైనామా అంటూ కాలయాపన చేయడం తగదన్నారు. రైతాంగ 1/2 సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని లేకపోతే ఆగ్రహానికి గురికాక తప్పదని హేమంతరావు హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, రైతు సంఘం నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, కూచిపూడి రవి, పావులూరి మల్లికార్జున్, సీతారాములు, బానోత్ రాంకోటి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, పి. వెంకట నర్సయ్య, పగిళ్ల వీరభద్రం, పుచ్చకాయల సుధాకర్, దొబ్బల వెంగళరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకుల పాఠశాల స్క్రాప్స్ అమ్మకం

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)

జిల్లాలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న స్క్రాప్ మెటీరియల్ అమ్మకానికి టెండర్ ప్రకటనను బుధవారం విడుదల చేశారు. జిల్లాలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో స్క్రాప్ మెటీరియలను తొలగించకు నోడూరు పరిధిలోని జిల్లా సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. బాలుర పాఠశాలలో ఉన్న స్క్రాప్ మెటీరియల్ ఇనుము కాగితాలు ప్లాస్టిక్ ఇతర వస్తువులు రిపేర్ చేయి వస్తువులు డైనింగ్ టేబుల్స్ బంకర్లు మంచాలు బెంచ్ లు ఇతర వస్తువులతో సహా అమ్మకాల కోసం మండల పరిధిలోని అమ్మపాలెం గ్రామ సమీపంలో గల మైనార్టీ గురుకుల పాఠశాల టెండర్ ఫీజును 2వేలుగా ప్రకటించడం జరిగింది అట్టి అమౌంటును డిడి రూపంలో ప్రిన్సిపాల్ తెలంగాణ మైనారిటీ మైనారిటీస్ స్కూల్ స్కూల్ పేరున 20-3-2026 నుండి 24తేదిలోపు డిడి తీయాలని తదుపరి ఈ నెల 25 తేదిన 11గంటలకు వుంటుందని అమ్మపాలెం మైనార్టీ గురుకుల ప్రిన్సిపాల్ జితేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

**-తెలిపిన 17వ వార్డు యువ మహిళా కౌన్సిలర్ కనపర్తి శ్యామల రాజకుమార్**



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 18 :** మండల ప్రజలకు ముందుగా శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన సందర్భంగా 17వ వార్డు యువ మహిళా పుర కౌన్సిలర్ కనపర్తి శ్యామల రాజకుమార్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు అందులో భాగంగా వారు మాట్లాడుతూ తెలుగు నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో సుఖ సంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు ఈ ఉగాది పర్వదినాన్ని జరుపుకోవాలని వారు తెలిపారు ఉగాది పచ్చడిలాగే మీ జీవితం కూడా షడ్రుచుల సంగమంగా మారాలని కోరినట్లు వారు తెలిపారు.

# సమగ్ర ఓటరు నమోదు కార్యక్రమానికి రంగం సిద్ధం

**-ఇంటింటికి సిబ్బంది... ఓటర్ల నుంచి ధృవీకరణ తప్పనిసరి**

ఖమ్మం రూరల్ సూర్యమేజర్ న్యూస్:-



పాలేరు నియోజకవర్గంలో సమగ్ర ఓటరు నమోదు కార్యక్రమం అమలుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో బుధవారం ఖమ్మం రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, సహాయ ఓటరు నమోదు అధికారి, ఖమ్మం రూరల్ తహశీల్దార్ పాల్గొని కార్యక్రమానికి సంబంధించిన నియమ నిబంధనలను వివరించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూఓటరు నమోదు, తొలగింపు, మరణించిన వారి వివరాల సవరణ వంటి అంశాలను కచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. అలాగే బూత్ స్థాయి ప్రతినిధుల నియామకాలపై కూడా చర్చించినట్లు పేర్కొన్నారు.రెండు వేల రెండు సంవత్సరపు ఓటరు జాబితాను రెండు వేల ఇరవై ఐదు సంవత్సరపు జాబితాతో సరిపోల్చి, ఓటర్ల స్థానికతను గుర్తించనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియలో భాగంగా సిబ్బంది ఇంటింటికి వెళ్లి వివరాల సేకరణ చేపడతారని తెలిపారు.ఈ సందర్భంగా ప్రతి ఓటరు ఫారంలో ధృవీకరణ ఇవ్వడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. అయితే ఇప్పటికే పాత జాబితాతో సరిపోలిన వారికి ధృవీకరణ అవసరం లేదని తెలిపారు.సరిపోలని ఓటర్లు తమ తల్లిదండ్రుల వివరాలు, అవసరమైన ఆధార పత్రాలు, ఓటరు గుర్తింపు కార్డులను సంబంధిత సిబ్బందికి సమర్పించాలని అధికారులు సూచించారు.

# గ్రామ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తా

**-ముగ్గు వెంకటాపురం గ్రామ మహిళా సర్పంచ్ వడ్లమూడి బేబీ లక్ష్మీ స్వరాజ్యం**

**కల్లూరు సూర్య న్యూస్ మార్చి 18 :**

మండల పరిధి ముగ్గు వెంకటాపురం గ్రామంలో బుధవారం గ్రామ మహిళా సర్పంచ్ వడ్లమూడి బేబీ లక్ష్మి స్వరాజ్యం ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యచరణలో భాగంగా గ్రామంలో వీధి వీధిన పారిశుధ్య పనులు గ్రామపంచాయతీ సిబ్బందితో ఆమె ముమ్మరం చేశారు అందులో భాగంగా ఎంపీడీవో పనులను పర్యవేక్షించారు అనం తరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ ఐదేళ్ల కాలంలో గ్రామాన్ని ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతామని ఆమె తన ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ వడ్లమూడి నానాజీ ,గ్రామ సెక్రెటరీ అంజిబాబు, నడికొ ప్పు నరసింహారావు, మెరుగు సంతోషం ,చింతల దుర్గారావు, చింతకాయల నరసింహారావు ,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

**తెలిపిన 18వ వార్డు పుర కౌన్సిలర్ పెడకంటి**



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 18 :** మండల ప్రజలకు కల్లూరు పురపాలక సంఘం 18 వ వార్డు కౌన్సిలర్ సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రధాన అనుచరులు న్యూ ప్రతాప్ ల్యాబ్ అధినేత పెడకట్టి రామకృష్ణ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండల ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలుగు నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో సుఖ సంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు ఈ ఉగాది పర్వదినాన్ని జరుపుకోవాలని వారు తెలిపారు ఉగాది పచ్చడిలాగే మీ జీవితం కూడా షడ్రుస్తులు సంఘమంగా ఉండాలని ఆయన కోరారు.

# ఎస్వీయంలో ఘనంగా ఉగాది సంబరాలు



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** స్థానిక శ్రీనివాస నగర్ లోని ఎస్. వి. యం సెంట్రల్ పబ్లిక్ పాఠశాల ప్రాంగణంలో శ్రీ 'పరాభవ ' నామ సంవత్సర తెలుగు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని, ఉగాది వేడుకల అత్యంత వైభవంగా, ఉత్సాహభరితమైన వాతావరణంలో జరుపుకున్నారు . మన సంస్కృతి, సంప్రదాయాలను భావి తరాలకు అందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జీవితంలోని కష్టసుఖాలకు ప్రతీక అయిన షడ్రుచుల (తీపి, పులుపు, కారం, ఉప్పు, వగరు, చేదు) సమ్మేళనంతో కూడిన 'ఉగాది పచ్చడి'ని విద్యార్థులందరికీ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల డైరెక్టర్ డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ," నేడు మనం శ్రీ 'పరాభవ' నామ సంవత్సర ఉగాది పండుగను జరుపుకుంటున్నామనీ, ఉగాది అంటే 'యుగాది' – అంటే ఒక కొత్త యుగానికి, ఒక కొత్త కాలానికి ప్రారంభమనీ, పురాణాల ప్రకారం బ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించిన రోజు ఇదే అనీ , ప్రకృతి కూడా కొత్త చిగుళ్లతో, కోయిల పాటలతో వసంత కాలానికి స్వాగతం పలుకుతోందనీ అన్నారు. విద్యార్థులు ఆధునిక విద్యతో పాటు మన పండుగల వెనుక ఉన్న అంతరార్థాన్ని, తెలుగు సంస్కృతిని గౌరవించడం నేర్చుకోవాలి" అని ఆకాంక్షించారుమరో డైరెక్టర్ కొండ శ్రీధర్ రావు మాట్లాడుతూ, ' ఉగాది పండుగలో అత్యంత ముఖ్యమైనది ఉగాది పచ్చడనీ. ఇందులో ఉండే ఆరు రుచులు (తీపి, పులుపు, కారం, ఉప్పు, వగరు, చేదు) మన జీవితంలోని సుఖదుఃఖాలకు ప్రతీకలనీ, జీవితంలో కేవలం విజయాలే కాదు, అపజయాలు మరియు సవాళ్లు కూడా వస్తుంటాయనీ వాటన్నింటినీ సమానంగా స్వీకరించాలని ఈ పచ్చడి మనకు నేర్పుతుందనీ అన్నారు. ఈ కొత్త సంవత్సరం మీ అందరి జీవితాల్లో కొత్త లక్ష్యాలను, క్రమశిక్షణను మరియు గొప్ప విజయాలను తీసుకురావాలని , మన సంస్కృతిని, భాషను గౌరవిస్తూ ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల డైరెక్టర్ ఉమా మాట్లాడుతూ ' ఉగాది అంటే కేవలం క్యాలెండర్ మారడం కాదనీ, మన ఆలోచనల్లో ఒక కొత్త ఉత్సాహం రావడం, పకృతి ఎలాగైతే పాత ఆకులను విడిచిపెట్టి కొత్త చిగుళ్లతో కళకళలాడుతుందో మనం కూడా గతాన్ని నెమరువేసుకుంటూ, భవిష్యత్తుపై కొత్త ఆశలతో ముందుకు సాగాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. 'వసంతం – ప్రకృతి' అనే అంశంపై విద్యార్థులు స్వయంగా రాసిన కవితలను చదివి వినిపించారు. తెలుగు భాషా గొప్పతనాన్ని చాటిచెప్పేలా విద్యార్థులు వేసిన బుర్రకథలు, జానపద నృత్యాలు ఉగాది పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## పాఠశాలలను సందర్శించిన సీఈవో దీక్ష రైనా

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)** మండల పరిధిలోని గుబ్బగుర్తి, సింగారాయపాలెం గ్రామంలో వున్న ఎంపీపీ ఎస్ పాఠశాలలను ఈ సి ఆర్ బిల్డింగును జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి దీక్ష రైనా బుధవారం పరిశీలించారు. కొంతసేపు పాఠశాలను విద్యార్థులతో ముచ్చటించి విద్యాబోధన గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాకుండా చంద్రపాలెం పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులను రోడ్డు మీద కొన్ని ఇంగ్లీష్ వాక్యాలను రాసి చదవాలని, ఇంగ్లీష్ పుస్తకాలు కొన్ని వాక్యాలను చదివించారు. అదేవిధంగా రెండవ తరగతి విద్యార్థులు కూడా రోడ్డు మీద కొన్ని పదాలను రాసి చదవాలని చెప్పగా పిల్లలు కంఠాపదంతో చెప్పడంతో పిల్లలను అభినందించారు. పిల్లలు పదాల స్థాయిలో నుండి వాక్యాల స్థాయిలో వరకు తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా పిల్లలను అడిగి తెలుసుకుని వంట గదులను పరిశీలించి పలు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రామ్ రెడ్డి ఉపేంద్రయ్య,విద్యాధికారి అబ్రహం ఉన్నారు.



## నవోదయ ఫలితాలలో బాలాజీ విద్యార్థుల ప్రభంజనం

**కల్లూరు మార్చి18(సూర్య న్యూస్)** మంగళవారం ప్రకటించిన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో కల్లూరు బాలాజీ హై స్కూల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. బాలాజీ కోచింగ్ సెంటర్ విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్ష లో 12మంది అర్హత సాధించారని కరస్పాండెంట్ వలసాల బాలాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా కోచింగ్ సెంటర్ విద్యార్థులు క్రమ శిక్షణ పట్టుదలతో చదివి నవోదయ ప్రవేశ పరీక్షల్లో అత్యంత ప్రతిభ కనబరిచి ఎక్కువ సీట్లు సాధించారని అన్నారు.అర్హత సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులు జి .ప్రశ్విత రెడ్డి,ఎన్ అఖిల్ సాయి, ఎన్ శ్రీ హర్ష, షేక్ సాదిక్, జె సాత్విక, జి కృతి ప్రితిక, ఎం వర్షిని,సిహెచ్ జీవన హరిణి గాంధీ, వై. క్షిదక్ష్, ప్రణీత్, జశ్వంత్, వరుణ్.ఖమ్మం జిల్లా పాలేరు, ఆంధ్రప్రదేశ్ లో కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్, ఈస్ట్ గోదావరి లలో గల నవోదయ పాఠశాలలో సీట్లు సాధించారని ఆయన తెలిపారు, సీట్లు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, హర్షం వ్యక్తం చేశారు , సీట్లు



సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులు,కల్లూరు ప్రముఖులు, ఉపాధ్యాయులు,పాఠశాల విద్యార్థులను అభినందించారు.

## మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ కల్లూరు పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 18 :** శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా ముందుగా సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ దంపతులకు ముందుగా ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ కల్లూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ తరఫున పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్ మండల ప్రజలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు ఈ తెలుగు నూతన సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం లో ప్రతి ఒక్క కుటుంబం సమృద్ధిగా సంతోషంగా ఐక్యంగా ముందుకు సాగాలని ఆశిస్తున్నామని ఉస్మాన్ తెలిపారు ప్రజల సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ నిబద్ధతో ఉంటుందని గాంధీజీ ఆదర్శాల మార్గంలో మనందరికీ ఆరోగ్యం సమృద్ధి శాంతి కలగాలని కోరుకున్నట్లు తెలిపారు ఉగాది పచ్చడి తీపి లాంటి కొత్త ఆశలు అవకాశాలు ప్రతి ఒక్కరి జీవితాల్లో నిండి ఉండాలని ఆయన ఆకాంక్షించారు.




## మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కల్లూరు పురపాలక సంఘం

### చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 18 :** ముందుగా మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి,సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ దంపతులకు మునిసిపాలిటీ ప్రతి ఒక్క కౌన్సిలర్ కు మండల ప్రజలకు అష్టాద వర్గాలకు కల్లూరు పురపాలక సంఘం చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా అందరికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు ఈ తెలుగు నూతన సంవత్సరంలో మండలంలో ప్రతి ఒక్క కుటుంబం సమృద్ధిగా సంతోషంగా ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు ప్రజలు సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ నిబద్ధత ఉంటుందని గాంధీజీ ఆదర్శాల మార్గంలో మనందరికీ ఆరోగ్యం సమృద్ధి శాంతి కలగాలని కోరుకున్నట్లు తెలిపారు ఉగాది పచ్చడి తీపి లాంటి కొత్త ఆశలు అవకాశాలు ప్రతి ఒక్కరు జీవితాల్లో నిండి ఉండాలని మోహన్ నాయక్ ఆకాంక్షించారు.



## ఉద్యోగం రావడంలేదని బెంగతో యువతి ఆత్మహత్య...

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్** :ఖమ్మం రూరల్ ఉద్యోగం రావడం లేదని తీవ్ర మనస్థాపనతో ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని తెల్దారుపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తెల్దారుపల్లి గ్రామానికి చెందిన ఉన్నం భవాని (25) పీజీ వరకు చదువుకొని గత కొంతకాలంగా ఇంటి దగ్గరే ఉంటూ కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ అవుతుంది. ఎటువంటి నోటిఫికేషన్ రాకపోవడం,ఉద్యోగం ఇక రాదేమోనని బెంగతో తీవ్ర మనస్తాపం చెంది మంగళవారం ఉదయం గడ్డి మందు సేవించింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఖమ్మంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించింది. వైద్యులు ఫలితం లేదని ఇంటికి తీసుకెళ్లమని సూచించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందింది. మృతురాలి తల్లి రమణమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తెలంగాణలో ప్రత్యేక గోల్డ్ లోన్ బ్రాంచ్‌లతో తన ఉనికిని విస్తరించింది

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్:**

భారతదేశంలో అతి పెద్ద స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌గా, మరియు దశాబ్దానికి పైగా అనంతరం యూనివర్సల్ బ్యాంక్‌గా మారడానికి ఇన్-ప్రిన్సిపల్ అప్రూవల్ పొందిన ఏకైక బ్యాంక్‌గా ఉన్న ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (AU SFB), తెలంగాణలోని హుజూరాబాద్, ఖమ్మం మరియు వేములవాడలో ప్రత్యేక గోల్డ్ లోన్ బ్రాంచ్‌లను ప్రారంభించింది. ఈ విస్తరణ దక్షిణ భారతదేశంలో బ్యాంక్ యొక్క సెక్యూర్డ్ లెండింగ్ ఉనికిని బలోపేతం చేస్తుంది. ఇటీవలి కాలంలో గుజరాత్‌లోని జామ్నగర్ మరియు జూనాగఢ్‌లలో ప్రత్యేక గోల్డ్ లోన్ బ్రాంచ్‌ల ప్రారంభం అనంతరం ఈ కొత్త విస్తరణ చేపట్టబడింది. తెలంగాణను ప్రాధాన్య మార్కెట్‌గా ఎంచుకొవడానికి కారణం అక్కడ ఉన్న అధిక బంగారం కలిగింపు, చురుకైన స్థానిక ఆర్థిక వ్యవస్థలు, మరియు వేగవంతమైన, ఫార్మల్, బంగారం ఆధారిత లిక్విడిటీ కోసం ఉన్న అధిక డిమాండ్ కారణంగా. తాజా పరిశ్రమ నివేదిక (జనవరి 2026) ప్రకారం, భారత దేశ గోల్డ్ లోన్ పోర్ట్‌ఫోలియో 15.6 లక్షల కోట్లుగా ఉంది, అందులో టాప్ 10 రాష్ట్రాలు -- తెలంగాణను కలుపుకుని -- మొత్తం జాతీయ పోర్ట్‌ఫోలియోలో 90.8% వాటాను కలిగి ఉన్నాయి. కొత్త ప్రత్యేక గోల్డ్ లోన్ బ్రాంచ్‌లు కరీంనగర్ జిల్లా హుజూరాబాద్, వేములవా డలోని సాయి నగర్, ఖమ్మంలోని ముస్తాఫా నగర్‌లలో ప్రారంభిం చబడ్డాయి. మరో నాల్గవ బ్రాంచ్ పరకాలలో ఈ నెలలో తర్వాత ప్రారంభం కానుం ది. ఈ ప్రాంతాలు ఎందుకు ఖమ్మం: వ్యవసాయం, ఎంఎస్ఎంఈలు, వాణిజ్య కార్యకలాపాలు బలంగా ఉన్న జిల్లా కేంద్రం. ఇక్కడ ఉన్న పెద్ద టికెట్ సైజ్ డిమాండ్ గోల్డ్ లోన్ మార్కెట్‌ను మరింత సామర్థ్యవంతంగా చేస్తుంది. పరకాల: గ్రామీణ--అర్బన్ పరిసర ప్రాంతంలో ఉంది. ఇక్కడ శాస్త్రీయ రుణ వ్యవస్థలు తక్కువగా ఉండటం వల్ల అత్యవసర అవసరాల కోసం ప్రజలు తరచుగా గోల్డ్ లోన్‌ను వినియోగిస్తారు. బ్రాంచ్‌లు గ్రామీణ కుటుంబాలు, చిన్న వ్యాపారులు, వ్యవసాయ అనుబంధ ఋణ గ్రాహకులు, ఎంఎస్ఎంఈలు మరియు సీజనల్/యాత్రికుల ఆధారిత కస్టమర్లకు సేవలందిస్తాయి. పోటీ వడ్డీ రేట్లు, =దీ× మార్గదర్శకాల ప్రకారం ఉన్నత ౹ాుం, వేగవంతమైన విలువ నిర్ధారణ వంటి అంశాలతో సులభంగా లిక్విడిటీ పొందే విధంగా సేవలను అందిస్తాయి.

**ఏయూ ఎస్ఎఫ్‌బీ గోల్డ్ లోన్ బ్రాంచ్‌ల ముఖ్య లక్షణాలు:**

బంగారు ఆభరణాలపై రుణాలకే ప్రత్యేక దృష్టి, ప్రత్యేక మౌలిక సదుపాయాలు మరియు నిపుణులైన సిబ్బంది, సరళమైన, కస్టమర్-స్నేహపూర్వక రుణ ప్రక్రియలు బంగారం భద్రత కోసం ఉన్నత ప్రమాణాల రక్షణ, బ్యాంకింగ్ ప్రమాణాలకు అనుగుణంగా బలమైన కాంప్లయన్స్ ౚ రిస్క్ ఫ్రేమ్‌వర్క్‌లుప్రపంచ ఆర్థిక అనిశ్చితి నేపథ్యలో, బంగారం ఋణగ్రాహకులకు భద్రతను, రుణదాతలకు మూలధన రక్షణ ను అందించే స్థిరమైన కాలాటరల్‌గా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో, ఏయూ ఎస్ఎఫ్‌బీ యొక్క బ్రాంచ్ ఆధారిత గోల్డ్ లోన్ మోడల్ వేగవంతమైన సేవలు, సులభతరం ప్రక్రియలు మరియు నియంత్రిత బ్యాంకింగ్ సంస్థగా ఉన్న విశ్వసనీయతను కలిపి అందిస్తుంది. ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ౚ డిప్యూటీ సీఈఓ ఉత్తమ్ తిబ్రేవాల్ మాట్లాడుతూ, "భారతీయ కుటుంబాలు మరియు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలలో గోల్డ్-బ్యాక్డ్ క్రెడిట్ కీలక పాత్ర పోషిస్తోంది, ముఖ్యంగా తెలంగాణ వంటి ప్రాంతాలలో బంగారం ఒక సాంస్కృతిక ఆస్తిగా మరియు నమ్మకమైన ఆర్థిక భద్రతగా ఉంది.

మా ప్రత్యేక గోల్డ్ లోన్ బ్రాంచ్‌లతో, ఇన్ఫార్మల్ లేదా చీదీఖీజ చానల్‌లపై ఆధారపడే కస్టమర్లకు బ్యాంకింగ్-గ్రేడ్ అనుభవం, వేగవంతమైన ప్రాసెసింగ్, అత్యుత్తమ భద్రత మరియు పారదర్శక విలువ నిర్ధారణను అందిస్తున్నా ము. హుజూరాబాద్, ఖమ్మం మరియు వేములవాడలలో విస్తరణ ద్వారా, మేము అధిక సామర్థ్య గల మార్కెట్లలో మా ఉనికిని మరింతగా బలోపేతం చేస్తున్నాము" అని చెప్పారు. తెలంగాణలో ఉన్న బంగారం ఆధారిత వినియోగదారుల బలమైన ఆధారం, ఏయూ ఎస్ఎఫ్‌బీ యొక్క సెక్యూర్డ్ లెండింగ్ వ్యూహానికి పెద్ద అవకాశాన్ని అందిస్తోంది. బ్యాంక్ మార్చి 31, 2026 నాటికి తమిళనాడు, కర్నాటక మరియు మహారాష్ట్రల్లో అదనపు గోల్డ్ లోన్ బ్రాంచ్‌లను ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది.

# ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎంపీడీవో యం.యర్రయ్య**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఉపాధి హామీ పథకం పనులను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని కోనాయిగూడెం లో ఉపాధి హామీ పథకం పనులను బుధవారం పరిశీలించారు. కూలీల మస్టర్ ను పరిశీలించారు. కూలీల ముఖ హాజరు ను స్వయంగా సెల్‌ఫోన్ లో తీశారు. ఉపాధి హామీ పథకం లో వచ్చిన మార్పులను కూలీలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పథకం యొక్క నిబంధనలు పాటించి కూలీ వేతనాలు పొందాలని సూచించారు. పని ప్రదేశాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కూలీ అడిగిన - ప్రతీ ఒక్కరికి పని కల్పించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.



ఉపాధి హామీ పథకం పనుల వినియోగంలో జిల్లాలోనే మండలం ఆదర్శంగా ఉండేలా ఎక్కువ మంది కూలీలు హాజరయ్యేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బైరం దినేష్ కుమార్, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ నాగేందర్, క్షేత్ర సహాయకులు దిగుళ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్మన్ కాపాచంద్రకళ

**వైరా సూర్య ఆర్సి :--**




వైరా మున్సిపాలిటీలోని పాత కూరగాయల మార్కెట్ రోడ్డు నందు విజ్ఞాన్ స్కూల్ నాలుగో సంవత్సరం వార్షికోత్సవాన్ని ముఖ్య అతిథిగ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ , వైస్ చైర్మన్ కట్ల సంతోష్ తో కలిసి జ్యోతి ప్రజ్వల వెలిగించారు. అనంతరం సభలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గురువుల పూజించడం నేర్చుకోవాలి తల్లిదండ్రులను గౌరవించాలి, సమాజం పట్ల బాధ్యతగా వహిస్తే భవిష్యత్తులో డాక్టర్లు, ఇంజనీర్లు, అవుతారని అన్నారు. అలాగే తల్లిదండ్రులు పిల్లలు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి పది పాసైన అయిన ఉత్తీర్ణులైన విద్యార్థులు డ్రగ్స్,మత్తు పదార్థాలకు బానిసల అవుతున్నారు. కావున తల్లిదండ్రులు పిల్లలు ఏం చేస్తున్నారో ఎప్పటికప్పుడు తెలుసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని అన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల స్కూల్ స్థాపించిన జయప్రకాష్ మరింత అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని ల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

## తెలిపిన చెన్నూరు సొసైటీ మాజీ అధ్యక్షులు పాలెపు రామారావు

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 18 :**



శ్రీ పరా భవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా మండల ప్రజలకు కల్లూరు బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నూరు సొసైటీ మాజీ అధ్యక్షులు పాలెపు రామారావు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ తెలుగు నూతన సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క కుటుంబం సమృద్ధిగా సంతోషంగా ఐక్యంగా ముందుకు సాగాలని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు అంతేకాకుండా ప్రజలందరూ ఆరోగ్యంగా సంతోషంగా సమృద్ధిగా సమాధానంతో జీవించాలని ఆయన అన్నారు ఉగాది పచ్చడి తీపి లాంటి కొత్త ఆశలు అవకాశాలు ప్రతి ఒక్కరి జీవితాల్లో నిండి ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# రంజాన్ కిట్ల పంపిణీ

## దివ్యాంగునికి ట్రై సైకిల్

**వైరా సూర్య ఆర్సి.:-**





వైరా మున్సిపాలిటీ పరిధిలో 20వ వార్డులో లయన్స్ క్లబ్ ,గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా పలు వురు ముస్లిం కుటుంబాలకు కిట్లు పంపిణీ, దివ్యాంగుని కి ట్రై సైకిల్ ను మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళి కృష్ణా బుధవారం వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యామ్ బాబు తో కలిసి అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైరా క్లబ్బుల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్స్ అందిస్తున్నామని ఆమె తెలిపారు కులాలకు మతాలకు అతీతంగా సేవలందించటమే క్లబ్లల ధ్యేయం అని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాలాపుల్లారావు సెక్రటరీ కిషన్ రాయి కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ జాలా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

## తెలిపిన 16వ వార్డు పుర కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 18 :**



ముందుగా సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ దంపతులకు ముందుగా ఉగాది శుభాకాంక్షలు తెలిపారు అందులో భాగంగా మండల ప్రజలకు కూడా ఉగాది శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ తెలుగు నూతన సంవత్సరంలో మండలంలో ప్రతి ఒక్క కుటుంబ సమృద్ధిగా సంతోషంగా ఐక్యంగా ముందుకు సాగాలని , ప్రజలందరూ ఆరోగ్యంగా సంతోషంగా సమృద్ధిగా సమాధానంతో జీవించాలని ఆయన అన్నారు ఉగాది పచ్చడి తీపి లాంటి కొత్త ఆశలు అవకాశాలు ప్రతి ఒక్కరి జీవితాల్లో నిండి ఉండాలని ఆయన కోరారు.

# మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

- పదోతరగతి పరీక్షాకేంద్రం తనిఖీ
- పలు పాఠశాలలు సందర్శించి పరిశీలన





టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం టేకులపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో పదో తరగతి పరీక్షలు, విద్యార్థుల పఠన సామర్థ్యం, పాఠశాల మౌలిక సదుపాయాలు, ప్రజలకు అందుతున్న వైద్య సేవల నిర్వహణను సమగ్రంగా తనిఖీ చేశారు. ముందుగా టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు శాతం, పర్యవేక్షణ చర్యలను సమీక్షించి, విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలపై సంబంధిత ఉపాధ్యాయుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో 180 మంది విద్యార్థులు కేటాయించగా అందరూ హాజరయ్యారని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. కలెక్టర్ అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉండి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించబడేలా చూడాలని సూచించారు. మాస్ కాపీయింగ్కు ఏవైనా అవకాశాలు ఉండకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని, పరీక్షా పత్రాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు. అదనంగా ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రాలకు అనుమతించరాదని హెచ్చరించారు. పాఠశాల భవనాలను పరిశీలించిన సందర్భంలో స్లాబ్ పెచ్చులు ఊడిపోవడం, ఆవరణలో పరిశుభ్రతలేమి ఉండటం గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి, భవనాలకు అవసరమైన మరమ్మత్తులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అన్నారు. అనంతరం కోయగూడెం ప్రాథమిక బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, తరగతి గదులను సందర్శించారు. 9వ తరగతి విద్యార్థుల ఇంగ్లీష్, తెలుగు పాఠ్యపుస్తకాలను చదివించి, వారి పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. పాఠ్యాంశాలు చదవడంలో వెనుకబడిన విద్యార్థుల పరిస్థితిని గమనించి, ఉపాధ్యాయులపై అసంతృప్తి వ్యక్తం చేశారు., పఠన సామర్థ్యం విద్యార్థుల భవిష్యత్తుకు పునాది, కాబట్టి తక్షణ చర్యలు చేపట్టాలని, లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్ పాఠశాల వంటగది, వాటర్ ప్లాంట్, గ్యాస్ సిలిండర్లు, ఆర్ ఓ ప్లాంట్ వంటి మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఆర్ ఓ ప్లాంట్లకు అవసరమైన మరమ్మత్తులు చేయడం లేదా కొత్త వాటిని ఏర్పాటు చేసి, ప్రతి పాఠశాలలో సురక్షితమైన మంచినీరు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వంటగదిలో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడి ఆహార నాణ్యత, పరిశుభ్రతపై పర్యవేక్షణ చేశారు. అనంతరం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. శిబిరంలో అందుబాటులో ఉన్న వైద్యుల సంఖ్య, నిర్వహించిన వైద్య పరీక్షలు, లబ్ధి పొందిన రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సుమారు 200 మంది శిబిరాన్ని సందర్శించగా, 100 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడినట్లు వైద్యులు తెలిపారు. బీపీ, షుగర్, ల్యాబ్ పరీక్షలు, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, డెంటల్, ఆప్తమాలజీ విభాగాల సేవలను కలెక్టర్ సమీక్షించారు. రోగులకు అవసరమైన మందులు ఉచితంగా అందించడం, అవసరమైతే పై స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేయడం వంటి చర్యలు తీసుకున్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి శ్రీరామ్, తహసీల్దార్ వీరభద్రం, ఎంపీడీవో మల్లీశ్వరి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, బోధన, బోధనేతర సిబ్బంది, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేష్, దేవా, సిహెచ్‌పీ పార్వతి, టిహెచ్ఎన్ చంద్రకళ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటినుండి ఉగాది ఉత్సవాలు ప్రారంభం



- –ఉగాది సంబరాల బ్రోచర్లను ఆవిష్కరించిన ఉత్సవ కమిటీ.
- –రాష్ట్ర నలుమూలల నుండి కళాకారులు, కవుల రాక.
- –పాల్వంచ కార్పొరేటర్లకు ఎమ్మెల్యే కూనంనేని చే సన్మానం.

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– శ్రీ పరాభవ నామ తెలుగు సంవత్సరం ఉగాది వేడుకలు ఈనెల 19 20 21 తేదీల్లో పాల్వంచలోని వేణుగోపాల్ థియేటర్ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభం కానున్నాయి. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా పాల్గొని వేడుకలను ప్రారంభిస్తారు. ఇటీవల కొత్తగూడెం కార్పొరేషన్ జరిగిన ఎన్నికల్లో పాల్వంచ నుండి కార్పొరేటర్లుగా గెలుపొందిన 27 మందికి వేదికపై పాల్వంచ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహిస్తారు. ముందుగా పంచాంగ శ్రవణం డప్పు వైద్యాలు కోలాటం బృందాలు హాస్యనాటికలు భరతనాట్యం జానపద నృత్యాలతో పాటు వివిధ కళారూపాలు వేదికపై ప్రదర్శనలు ఉంటాయి. ప్రముఖ జానపద కళాకారుడు తెలంగాణ కవి మిట్టపల్లి సురేందర్ కు 2026 ఉగాది పురస్కారాన్ని అందిస్తారు. గతంలో ఈ పురస్కారాన్ని అందేశ్రీ జయరాజు దేశపతి శ్రీనివాస్, గోరటి వెంకన్న తదితరులు అవార్డును పొందారు. ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు గంటాడి కృష్ణ, సంగీత విభావరి కార్యక్రమం ఉంటుంది. రాష్ట్ర నలుమూలల నుండి పాల్గొని కవులు కళాకారుల మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలను పట్టణ ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. బ్రోచర్ విడుదల కార్యక్రమంలో కళా పరిషత్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ నిక్కసాని సుధాకర్, రావు అధ్యక్షుడు మంతపురి రాజు గౌడ్, గౌరవ సలహాదారుడు కొత్త వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు, ఉపాధ్యక్షుడు డాక్టర్ బుచ్చయ్య, కోశాధికారి లింగమూర్తి, ప్రముఖ కవి శిరం శెట్టి కాంతారావు, ఎర్రగుంట సాంబశివరావు, చలువాది ప్రకాష్, సంపత్ కుమార్ అప్పల ఆచార్య అయ్యగారు ,వ్యాఖ్యాత నరసింహ కుమార్ ,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అబ్బురం తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్ లెంట్‌లో ఉగాది సంబరాలు





మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– పైలట్ కాలనీలోని ఎక్స్ లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో బుధవారం ముందస్తు ఉగాది పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎం.డి. ఖాదర్, చైర్మన్ యూసఫ్, డైరెక్టర్ యాకుబ్ షరీఫ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పాఠశాల ప్రాంగణాన్ని మామిడి ఆకుల తోరణాలు కట్టి, అందమైన రంగవల్లులతో అలంకరించారు. ఈ సందర్భంలో చైర్మన్ యూసఫ్ గ మాట్లాడుతూ శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాదిని చైత్ర శుక్ల పాడ్యమి నాడు వస్తుందని, తెలుగు సంవత్సరాది పవిత్రమైన రోజున కొత్త పనులు ప్రారంభిశీచి విజయవంతం కావాలని కోరారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని సేవించడం జరుగుతుందని, అదేవిదంగా పంచాంగ శ్రవణం కూడా పటిస్తారన్నారు. ప్రతి ఒక్కరు ఈ కొత్త సంవత్సంలో సుఖసంతోషాలంలో, ఆయూరోగ్యాలతో ఆనందంగా ఉండాలన్నారు. ఇలాంటి కార్యక్రములను పాఠశాలలో నిర్వహించడం ద్వారా విద్యార్థుల సంప్రదాయాల పట్ల గౌరవం, ఐక్యత, ఆనందం పెంపొందించబడుతుందని తెలిపారు. విద్యార్థులు పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పండుగను మరింత ఉత్సాహంగా జరుకు జరుపుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో సేవాదళ్ పాత్ర కీలకం

-- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎస్.జె.కె. అహ్మద్

– 'డిజిటల్ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన'

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సేవాదళ్ కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎస్.జె.కె. అహ్మద్ అన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ సూచనల మేరకు బుధవారం పాల్వంచ పట్టణ పరిధి మార్కెట్ ఏరియాలో ఎస్.జె.కె. అహ్మద్ సేవాదళ్ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టగా..యువకులు, పెద్దలు, కాంగ్రెస్ అభిమానుల నుండి విశేష స్పందన లభించింది. ఎస్.జె.కె. అహ్మద్ సమక్షంలో తమ సభ్యత్వాలను ఆన్లైన్ చేయించుకున్నారు. ఈ సందర్భంగా అహ్మద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చరిత్రలో సేవాదళ్‌కు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావాలను పెంపొందించే వేదికగా సేవాదళ్ నిలుస్తుందని అన్నారు. సమాజంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు దగ్గరగా ఉండే సంస్థగా సేవాదళ్ గుర్తింపు పొందిందని వివరించారు. సేవాదళ్ బలోపేతానికి ప్రతిఒక్కరు ముందుకు రావాలని, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని సంస్థను మరింత బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవి రాఘవులు, శేషగిరిరావు, సొమ్మిశెట్టి సంపత్ కుమార్, ఎస్.కె.వసీం, పాషా, హరి సాయి రామ్, తదితరులు పాల్గొన్నారు.



# అటవీ, రెవెన్యూ సరిహద్దు భూ వివాదాలు పరిష్కారానికి చర్యలు...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దులపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

అటవీ, రెవెన్యూ సరిహద్దు భూ వివాదాలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల డి.ఎఫ్.ఓ. లతో కలిసి అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెవెన్యూ, అటవీ భూమి సరిహద్దులలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కనకగిరి ఘాట్ అటవీ ప్రాంతం సంబంధించి కొంత భాగం భూమి రికార్డ్, సరిహద్దులు సరిగ్గా నమోదు కాలేదని తెలిపారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలలో సమాంతరంగా సర్వే నిర్వహించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. అటవీ, రెవెన్యూ శాఖ, అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ సిబ్బందితో కూడిన బృందాలను ఏర్పాటు చేయాలని, వీరు 15 రోజులలో సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. కోర్టు కేసులు మినహాయించి రెవెన్యూ, అటవీ శాఖల మధ్య ఉన్న భూ వివాదాల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. పరిష్కారమయ్యే సర్వే నెంబర్ వివాదాలను రెవెన్యూ, అటవీ అధికారులు మండలాల వారీగా ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. జాయింట్ సర్వే చేపట్టే ముందు అటవీ, రెవెన్యూ అధికారులు కూర్చొని గైడ్ లైన్స్ ఫ్రేమ్ చేసుకొని సులభంగా పరిష్కారమయ్యే సర్వే నెంబర్లను ఎంపిక చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని, ప్రక్రియ ప్రారంభించడమే క్లిష్టమైన సమస్యలతో ప్రారంభిస్తే ఎటువంటి పురోగతి ఉండదని కలెక్టర్ తెలిపారు.అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కనకగిరి ఘాట్ అటవీ ప్రాంతం సంబంధించి ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలలో కల్వకుండా కొంత భాగం మిగిలి పోయిన భాగాన్ని సర్వే చేసి రెవెన్యూ బౌండరీ క్షేత్ర స్థాయిలో ఫిక్స్ చేసుకోవాలని, నాలుగు బృందాల ద్వారా సర్వే నిర్వహించి ఖమ్మం జిల్లా బౌండరీలో గల అటవీ, రెవెన్యూ భూములు మన పరిధిలో రికార్డు నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రం సింగ్, కొత్తగూడెం డిఎఫ్ఓ కృష్ణా గౌడ్, ఖమ్మం ఆర్డిఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జీవన ఉపాధి కోల్పోతున్న తీగల వంతెన

**-షాపుల బాధితులు ప్రత్యాన్మయం పై**

**-జిల్లా కలెక్టర్,కమిషనర్లకు వినతి పత్రం**





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

బాధితులకు అండగా మూడు డివిజన్ల కార్పొరేటర్లు తోట గోవిందమ్మ రామారావు, మాటేటి అరుణ నాగేశ్వరరావు ఎల్లంపల్లి వెంకట్రావు! న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్,కార్పొరేషన్ కమిషనర్!..ఖమ్మం కార్పొరేషన్ 3 పట్టణ ప్రాంత పరిధిలోని కాల్వఒడ్డు లో ఉన్న మోతి మస్జిద్ షాపింగ్ కాంప్లెక్స్ లో నూతనంగా నిర్మాణం అవుతున్న తీగల వంతెన బ్రిడ్జితో అడ్డుగా ఉన్న అనేక షాపులను తీసే దిశగా అధికారులు ప్రణాళిక సిద్ధం చేయటం జరిగింది. దీనిపై జీవన ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతున్న ఆ షాపు యజమానులు గతంలో కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లిన పిదప వారు స్పందించి నయా బజార్ కళాశాల, ూ హాస్టల్ ఆవరణ, కూరగాయల మార్కెట్ ప్రదేశంలో ఏదో ఒక ప్రత్యామ్నాయ మార్గం చూపిస్తామని హామీ ఇచ్చారనికానీ దానిపై ఇంతవరకు ఎటువంటి ప్రక్షాళన చేయని దుర్భర పరిస్థితులలో ఆందోళనకు గురవుతున్న ఆ కుటుంబాలు బుధవారం ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాలలో మూడవ పట్టణ డివిజన్ కార్పొరేటర్లు తోట గోవిందమ్మ రామారావు, మాటేటి అరుణ నాగేశ్వరరావు ఎల్లంపల్లి వెంకటరావు తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీ అనుదీప్ దురిశెట్టి కమిషనర్ శ్రీ అభిషేక్ అగస్త్య, మరియు మేయర్ గారికి మరొక వినతి పత్రంతో తమ గోడు వినిపించారు.దీనిపై స్పందించిన అధికారులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని త్వరలో పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేసి తప్పకుండా ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ూని. జానీ మియా, ంని.సత్తార్ మియా, ంని.ఖాసిం భాయ్, ంని.లతీఫ్ మరియు సంబంధిత బాధితులు పాల్గొన్నారు.

# పాలేరు వారాంతపు సంత వేలం..

## సొంతం చేసుకున్న కంచర్ల జీవన్ రెడ్డి



**కూసుమంచి సూర్యమేజర్ న్యూస్...**

మండలంలోని పాలేరు గ్రామంలో నిర్వహించే వారాంతపు సంత వేలంపాట బుధవారం ఇన్ చార్జ్ ఎంపీడీవో రాజారావు ప్రకటించారు. పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో గ్రామసర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ వేలంపాట కార్యక్రమంలో జుజ్జులరావుపేట గ్రామానికి చెందిన కంచర్ల జీవన్ రెడ్డి వేలంపాటలో పాల్గొని రూ.49లక్షల యాభైవేలకు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోత్ నాగేశ్వరరావు,ఉపసర్పంచి ఉపేందర్, పంచాయతీ కార్యదర్శి హరీష్, జుజ్జులరావుపేట పంచాయతీ కార్యదర్శి రవిశంకర్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# యర్రబోయినపల్లి గ్రామ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

## తెలిపిన గ్రామ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు



**కల్లూరు సూర్య న్యూస్ మార్చి 18 :**
మండల పరిధి యర్రబోయినపల్లి గ్రామ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు గ్రామ ప్రజలు అందరికీ పేరు పేరునా ప్రత్యేకంగా ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన సందర్భంగా తెలుగు నూతన సంవత్సరం లో గ్రామంలో ప్రతి ఒక్క కుటుంబం సమృద్ధిగా సంతోషంగా ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన తెలిపారు అంతేకాకుండా గ్రామంలో ప్రతి ఒక్కరు కూడా ఆరోగ్యంగా సంతోషంగా సమృద్ధిగా సమాధానంతో జీవించాలని ఆయన అన్నారు ఉగాది పచ్చడి తీపి లాంటి కొత్త ఆశలు అవకాశాలు ప్రతి ఒక్కరు జీవితాల్లో నిండి ఉండాలని ఆయన ప్రతి ఒక్కరిని ఆకాంక్షించారు.

### ఖమ్మం జిల్లా, పెనుబల్లి మండలం, తాళ్లపెంట పెద్ద చెరువు గుట్ట పైన

# అడవి పందిని వేటాడిన ముఠాను పట్టుకున్న అటవీ అధికారులు





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం జిల్లా అటవీ ప్రాంతంలో అడవి పందిని అక్రమంగా వేటాడిన వ్యక్తుల ముఠాను అటవీ అధికారులు చాకచక్యంగా పట్టుకున్నారు. నమ్మకమైన సమాచారం ఆధారంగా అటవీ ఫీల్డ్ సిబ్బంది శోధన చర్యలు చేపట్టి, వేటాడిన జంతువును తరలిస్తున్న సమయంలో నిందితులను పట్టుకున్నారు. ఈ సందర్భంగా అటవీ అధికారులు అడవి పంది మాంసం మరియు వేటకు ఉపయోగించిన పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.ప్రాథమిక విచారణలో నిందితులు అడవిలోకి అక్రమంగా ప్రవేశించి వేటాడినట్లు వెల్లడైంది. వెంటనే అటవీ అధికారులు చర్యలు తీసుకుని, వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు.నిందితులను అదుపులోకి తీసుకుని, ఈ ఘటనకు సంబంధించి మరింత మంది ప్రమేయం ఉన్నారో తెలుసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోంది.అటవీ అధికా రులు అడవుల్లో వేటాడటం చట్ట విరుద్ధమని హెచ్చరిస్తూ, ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే అటవీ శాఖకు సమాచారం అందించాలని కోరారు.

# పశువులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పక వేయించాలి..

### పశువైద్యాధికారి నీలాకాంత్...



**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్...** గ్రామాల్లో ప్రజలంతా పశువులకు పెంచే వారంతా ప్రభుత్వం అందిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తమ పశువులను వేయించాలని మండల పశువైద్యాధికారి నీలాకాంత్ అన్నారు. బుధవారం మండలంలోని గురవాయిగూడెం గ్రామాల్లో నిర్వహించిన టీకాల కార్యక్రమాన్ని స్థానిక సర్పంచి బానోతు బిక్షం నాయక్ ఆధ్వర్యంలో ప్రారంభించి టీకాల కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత టీకాలను రైతులు పశువులకు సకాలంలో వేయించాలని కోరారు. పశువులకు మందస్తుగా టీకాలు వేయడంతో రోగాల బారిన పడే అవకాశం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ నీలాకాంత్, జె వి ఓ స్వరూప, ఎల్ ఎస్ ఏ అమేది పాషా, శ్రీనివాసరావు, జిఎంసి భాస్కర్ రెడ్డి, లక్ష్మారెడ్డి,గోపి, రైతులు పందిరి వెంకటరెడ్డి, బొజ్జ నవీన్ రెడ్డి, కనకం సురేష్ పాల్గొన్నారు.

# మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

- పదోతరగతి పరీక్షాకేంద్రం తనిఖీ
- పలు పాఠశాలలు సందర్శించి పరిశీలన





టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం టేకులపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో పదో తరగతి పరీక్షలు, విద్యార్థుల పఠన సామర్థ్యం, పాఠశాల మౌలిక సదుపాయాలు, ప్రజలకు అందుతున్న వైద్య సేవల నిర్వహణను సమగ్రంగా తనిఖీ చేశారు. ముందుగా టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు శాతం, పర్యవేక్షణ చర్యలను సమీక్షించి, విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలపై సంబంధిత ఉపాధ్యాయుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో 180 మంది విద్యార్థులు కేటాయించగా అందరూ హాజరయ్యారని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. కలెక్టర్ అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉండి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించబడేలా చూడాలని సూచించారు. మాస్ కాపీయింగ్కు ఏవైనా అవకాశాలు ఉండకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని, పరీక్షా పత్రాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు. అదనంగా ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రాలకు అనుమతించరాదని హెచ్చరించారు. పాఠశాల భవనాలను పరిశీలించిన సందర్భంలో స్లాబ్ పెచ్చులు ఊడిపోవడం, ఆవరణలో పరిశు భ్రతలేమి ఉండటం గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి, భవనాలకు అవసరమైన మరమ్మత్తులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అన్నారు. అనంతరం కోయగూడెం ప్రాథమిక బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, తరగతి గదులను సందర్శించారు. 9వ తరగతి విద్యార్థుల ఇంగ్లీష్, తెలుగు పాఠ్యపుస్తకాలను చదివించి, వారి పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. పాఠ్యాంశాలు చదవడంలో వెనుకబడిన విద్యార్థుల పరిస్థితిని గమనించి, ఉపాధ్యాయులపై అసంతృప్తి వ్యక్తం చేశారు., పఠన సామర్థ్యం విద్యార్థుల భవిష్యత్తుకు పునాది, కాబట్టి తక్షణ చర్యలు చేపట్టాలని, లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్ పాఠశాల వంటగది, వాటర్ ప్లాంట్, గ్యాస్ సిలిండర్లు, ఆర్ ఓ ప్లాంట్ వంటి మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఆర్ ఓ ప్లాంట్లకు అవసరమైన మరమ్మత్తులు చేయడం లేదా కొత్త వాటిని ఏర్పాటు చేసి, ప్రతి పాఠశాలలో సురక్షితమైన మంచినీరు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వంటగదిలో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడి ఆహార నాణ్యత, పరిశుభ్రతపై పర్యవేక్షణ చేశారు. అనంతరం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. శిబిరంలో అందుబాటులో ఉన్న వైద్యుల సంఖ్య, నిర్వహించిన వైద్య పరీక్షలు, లబ్ధి పొందిన రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సుమారు 200 మంది శిబిరాన్ని సందర్శించగా, 100 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడినట్లు వైద్యులు తెలిపారు. బీపీ, షుగర్, ల్యాబ్ పరీక్షలు, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, డెంటల్, ఆప్తమాలజీ విభాగాల సేవలను కలెక్టర్ సమీక్షించారు. రోగులకు అవసరమైన మందులు ఉచితంగా అందించడం, అవసరమైతే పై స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేయడం వంటి చర్యలు తీసుకున్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి శ్రీరామ్, తహసీల్దార్ వీరభద్రం, ఎంపీడీవో మల్లీశ్వరి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, బోధన, బోధనేతర సిబ్బంది, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేష్, దేవా, సిహెచిపీ పార్వతి, టిహెచ్ఎన్ చంద్రకళ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటినుండి ఉగాది ఉత్సవాలు ప్రారంభం



**–ఉగాది సంబరాల బ్రోచర్లను ఆవిష్కరించిన ఉత్సవ కమిటీ.**
**–రాష్ట్ర నలుమూలల నుండి కళాకారులు, కవుల రాక.**
**–పాల్వంచ కార్పొరేటర్లకు ఎమ్మెల్యే కూనంనేని చే సన్మానం.**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– శ్రీ పరాభవ నామ తెలుగు సంవత్సరం ఉగాది వేడుకలు ఈనెల 19 20 21 తేదీల్లో పాల్వంచలోని వేణుగోపాల్ థియేటర్ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభం కానున్నాయి. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా పాల్గొని వేడుకలను ప్రారంభిస్తారు. ఇటీవల కొత్తగూడెం కార్పొరేషన్ జరిగిన ఎన్నికల్లో పాల్వంచ నుండి కార్పొరేటర్లుగా గెలుపొందిన 27 మందికి వేదికపై పాల్వంచ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహిస్తారు. ముందుగా పంచాంగ శ్రవణం డప్పు వైద్యాలు కోలాటం బృందాలు హాస్యనాటికలు భరతనాట్యం జానపద నృత్యాలతో పాటు వివిధ కళారూపాలు వేదికపై ప్రదర్శనలు ఉంటాయి. ప్రముఖ జానపద కళాకారుడు తెలంగాణ కవి మిట్టపల్లి సురేందర్ కు 2026 ఉగాది పురస్కారాన్ని అందిస్తారు. గతంలో ఈ పురస్కారాన్ని అందేశ్రీ జయరాజు దేశపతి శ్రీనివాస్, గోరటి వెంకన్న తదితరులు అవార్డును పొందారు. ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు గంటాడి కృష్ణ, సంగీత విభావరి కార్యక్రమం ఉంటుంది. రాష్ట్ర నలుమూలల నుండి పాల్గొని కవులు కళాకారుల మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలను పట్టణ ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. బ్రోచర్ విడుదల కార్యక్రమంలో కళా పరిషత్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ నిక్కసాని సుధాకర్, రావు అధ్యక్షుడు మంతపురి రాజు గౌడ్, గౌరవ సలహాదారుడు కొత్త వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు, ఉపాధ్యక్షుడు డాక్టర్ బుచ్చయ్య, కోశాధికారి లింగమూర్తి, ప్రముఖ కవి శిరం శెట్టి కాంతారావు, ఎర్రగుంట సాంబశివరావు, చలువాది ప్రకాష్, సంపత్ కుమార్ అప్పల ఆచార్య అయ్యగారు ,వ్యాఖ్యాత నరసింహ కుమార్ ,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అబ్బురం తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్ లెంట్‌లో ఉగాది సంబరాలు






మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– పైలట్ కాలనీలోని ఎక్స్ లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో బుధవారం ముందస్తు ఉగాది పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎం.డి. ఖాదర్, చైర్మన్ యూసఫ్, డైరెక్టర్ యాకుబ్ షరీఫ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పాఠశాల ప్రాంగణాన్ని మామిడి ఆకుల తోరణాలు కట్టి, అందమైన రంగవల్లులతో అలంకరించారు. ఈ సందర్భంలో చైర్మన్ యూసఫ్ గ మాట్లాడుతూ శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాదిని చైత్ర శుక్ల పాడ్యమి నాడు వస్తుందని, తెలుగు సంవత్సరాది పవిత్రమైన రోజున కొత్త పనులు ప్రారంబిశేచి విజయవంతం కావాలని కోరారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని సేవించడం జరుగుతుందని, అదేవిదంగా పంచాంగ శ్రవణం కూడా పటిస్తారన్నారు. ప్రతి ఒక్కరు ఈ కొత్త సంవత్సంలో సుఖసంతోషాలంలో, ఆయూరోగ్యాలతో ఆనందంగా ఉండాలన్నారు. ఇలాంటి కార్యక్రములను పాఠశాలలో నిర్వహించడం ద్వారా విద్యార్థుల సంప్రదాయాల పట్ల గౌరవం, ఐక్యత, ఆనందం పెంపొందించబడుతుందని తెలిపారు. విద్యార్థ్యులు పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పండుగను మరింత ఉత్సాహంగా జరుకు జరుపుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో సేవాదళ్ పాత్ర కీలకం

**-- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎస్.జె.కె.అహ్మద్**

**– 'డిజిటల్ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన'**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సేవాదళ్ కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎస్.జె.కె.అహ్మద్ అన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ సూచనల మేరకు బుధవారం పాల్వంచ పట్టణ పరిధి మార్కెట్ ఏరియాలో ఎస్.జె.కె.అహ్మద్ సేవాదళ్ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టగా..యువకులు, పెద్దలు, కాంగ్రెస్ అభిమానుల నుండి విశేష స్పందన లభించింది. ఎస్.జె.కె.అహ్మద్ సమక్షంలో తమ సభ్యత్వాలను ఆన్లైన్ చేయించుకున్నారు. ఈ సందర్భంగా అహ్మద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చరిత్రలో సేవాదళ్‌కు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావాలను పెంపొందించే వేదికగా సేవాదళ్ నిలుస్తుందని అన్నారు. సమాజంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు దగ్గరగా ఉండే సంస్థగా సేవాదళ్ గుర్తింపు పొందిందని వివరించారు. సేవాదళ్ బలోపేతానికి ప్రతిఒక్కరు ముందుకు రావాలని, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని సంస్థను మరింత బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవి రాఘవులు, శేషగిరిరావు, సొమ్మిశెట్టి సంపత్ కుమార్, ఎస్.కె.వసీం, పాషా, హరి సాయి రామ్, తదితరులు పాల్గొన్నారు.



# ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఖండించండి

**-మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మిడియం బాబురావు..**




భద్రాచలం ఆర్ సి సూర్య( మేజర్ న్యూస్)- సామ్రాజ్యవాద దేశాలైన, అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు గతంలో పాలస్తీనా ప్రస్తుతం ఇరాన్ దేశాలపై మరియు వెనిజులా దేశాలపైఆదిపత్యం చెలాయించాలని అక్కడున్నటువంటి ఆయిల్ నిక్షేపాలను, ఇతర ఖనిజాలను తాము స్వంతం చేసుకోవాలని చేస్తున్నటువంటి దాడిని ఖండించాలని మాజీ ఎంపీ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మిడియం బాబురావు డిమాండ్ చేసారు. బుధవారం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ పట్టణ కమిటీ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచం మొత్తం మీద తాము పెత్తనం చేయాలని ప్రపంచ పోలీసుగా అమెరికా ఎహరిస్తుందని ఆరోపించారు. తాను చెప్పిందే వేదం చేసిందే శాసనం అని భావిస్తూ రెండోసారి అధికారంలోకి వచ్చినటువంటి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యవహరిస్తున్నటువంటి తీరును చూస్తుంటే గతంలో రెండవ ప్రపంచ యుద్ధం నాటి పరిస్థితులు ,మరలా కళ్ళ ముందు కనపడుతున్నాయని బాబురావు అన్నారు. ఆనాడు ఇదే విధంగా హిట్లర్ విర్రవీగి రెండో ప్రపంచ యుద్ధానికి కారకుడై దిక్కులేని చావు చచ్చాడని అదేవిధంగా ట్రంప్ కూడా ప్రపంచం మొత్తం తన గుప్పెట్లోకి తీసుకోవాలని దానికోసం తాను తయారు చేస్తున్న ఆయుధాలను అమ్ముకోవటం కోసం లేని యుద్ధాలను సృష్టించి తన ఆయుధాలను అమ్ముకుంటూ కోట్ల బిలియన్ డాలర్లు సంపాదిస్తున్నారని ఆరోపించారు. అనేక బలహీన దేశాలపై దాడులు చేస్తున్నాడన్నారు. ఒక దేశం సార్వభౌమత్వాన్ని తన చేతుల్లోకి తీసుకొని వెనిజులా అధ్యక్షుని, ఆయన భార్యను తన మాట వినటం లేదని రాత్రికి రాత్రి, ఆయన ఇంటి మీద దాడి చేసి హెలికాప్టర్లో తీసుకువచ్చి అమెరికాలో బంధించారన్నారు. ఇదేనా ప్రజాస్వామ్యం అంటే అని మీడియం బాబురావు ప్రశ్నించారు. మొన్నటి వరకు ఇజ్రాయిల్, అమెరికా మద్దతు తో పాలస్తీనా గాజా మీద దాడి చేసి ఆ దేశాన్ని సర్వనాశనం చేసి స్మశాన వాటిక మార్చి అక్కడున్నటువంటి నిధులను ఆయిల్ నిక్షేపాలను, విలువైన ఖనిజాలను దోచుకున్నారని గుర్తు చేశారు. ,అలాగే ఇరాన్ తాను చెప్పిన మాట వినడం లేదని, అక్కడున్నటువంటి ఆయన నిక్షేపాలపై కన్నుబడి అనేక విలువైన ఖనిజాలను కాజేయాలని పన్నాగం తో సంబంధం లేని యుద్ధాలు చేస్తున్నాడని ఇప్పటికే తన మిత్రదేశాలైన నాటో దేశాలన్నీ అమెరికాకు సపోర్ట్ చేయకుండా వెనక్కి తగ్గుతున్నాయని తెలిపారు.అమెరికాకు మద్దతు ఇవ్వడం వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని దుబాయ్, ఖతార్ కువైట్, బెహరాన్, యూఏఈ లాంటి దేశాలు తీవ్రంగా నష్టపోతున్నాయని బాబురావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇరాన్ ప్రజలకు అవసరమైన మంచినీటి ప్లాంట్లపై కూడా దాడి చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటలాడుతున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సంక్షోభానికి అమెరికా ఇజ్రాయిల్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.ఇన్ని ఘటనలు జరుగుతున్న ప్రపంచ దేశాలన్నీ యుద్ధాలు ను ఖండిస్తున్న కానీ మన భారతదేశంలో ఉన్నటువంటి పాలకులు మాత్రం కనీసం స్పందించకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారని, ఇది సరైన విధానం కాదని బాబురావు స్పష్టం చేశారు. ఇరాన్ అన్ని దేశాల కంటే మనకి అథీ తక్కువ రేటుకు, ఇంధనం సరఫరా పైపులైను ద్వారా భారతదేశానికి డైరెక్ట్ గా సప్లై చేస్తున్నదని రష్యా కూడా తక్కువ రేటుకు ఆయిల్ సరఫరా చేస్తున్నదని కానీ మోడీ ట్రంప్కు గులాం గిరి చేస్తూ జీ హుజూర్ అంటూ ట్రంప్ ఏది చెబితే దానికి తలుపుతున్నారని ఎద్దేవ చేశారు. ఇది సరైన విదేశాంగ విధానం కాదని భారతదేశం గతంలో అలీనా దేశాల నాయకత్వం వహించిన దేశమని మన దేశం సార్వభౌమాధికారం కలిగిన దేశమని ఏ ఒక్క దేశానికి లొంగి ఉండాల్సిన అవసరం లేదని అన్నారు. రష్యా చైనా ఆఖరికి ఉత్తర కొరియా కూడా ఈ దాడిని ఖండిస్తుంటే మనం ఆ స్థాయిలో ఖండించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా అధికారంలో ఉన్నటువంటి ఎన్డీఏ, బిజెపి ప్రభుత్వాలు ఈ దాడులను ఖండించి వాళ్లకు మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉన్నదని మీడియం బాబురావు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కమిటీ సభ్యులు, సున్నం గంగా,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు, వైవి రామారావు ,డి లక్ష్మి ,పి సంతోష్, పట్టణ కమిటీ సభ్యులు ,లీలావతి, నాగరాజు,ఏ రత్నం ,కనక శ్రీ, జీవనజ్యోతి ,ఎస్ అజయ్ కుమార్,యు జ్యోతి, కుంజశ్రీను, కే రమేష్ ,కోరాడ శ్రీను ,వై పూర్ణ ,ఎంవీఎస్ నారాయణ కాకా రమణ, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ అంటే కేవలం ఉపవాసం కాదు

**- రంజాన్ అంటే ఆకలి ఏమిటో అనుభవించడం..**
**- దాహం ఎంత కష్టమో తెలుసుకోవడం.**
**- పీవీకే ఫైవ్ ఇంక్లైన్ గని మేనేజర్ శ్యాం ప్రసాద్**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- రంజాన్ అంటే కేవలం ఉపవాసం కాదని, ఆకలి ఏమిటో అనుభవించడమని, దాహం ఎంత కష్టమో తెలుసుకోవడమని సింగరేణి కొత్తగూడెం ఏరియా లో గల పీవీకే ఫైవ్ ఇంక్లైన్ గని మేనేజర్ డాక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం పద్మావతి గని ముస్లిం ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని డిఎల్ఆర్ కార్మికులకు కులమతాలకు అతీతంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బాధలో ఉన్న వారిని చూసి మన హృదయం కరిగిపోవడం అని అన్నారు. అదేవిధంగా కొత్తగూడెం ప్రాంతంలో నివసిస్తున్న ఒక నిరుపేద కుటుంబానికి పెళ్లి ఖర్చుల కోసం రూ.10 వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గని మేనేజర్ మాట్లాడుతూఈ కార్యక్రమం మానవత్వం, సానుభూతి, సామాజిక బాధ్యతను ప్రతిబింబించినట్లు తెలిపారు.పలువురు నాయకులు మాట్లాడుతూ రంజాన్ పండుగ అసలైన సారాంశం మన చుట్టూ ఉన్న వారి ఆకలి తీర్చడంలో, అవసరంలో ఉన్నవారికి చేయూతనివ్వడంలోనే ఉందన్నారు. అన్ని మతాల బోధనల ప్రకారం ప్రతి వ్యక్తి తన సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు సహాయం చేయాలని సూచించారు. పరస్పర సహకారం, ప్రేమ, దాతృత్వం ద్వారా సమాజంలో ఐక్యత పెంపొందుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎస్.నాగేశ్వరరావు, రమేశ్, ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షులు ఎండీ.రజాక్, చిలక రాజయ్య, హెచ్ఎంఎస్ చిట్టిబాబు, నవీన్, సిఐటియు విజయగిరి శ్రీనివాస్, టీబీజీకేఎస్ గడప రాజయ్య, వెంకటేశ్వర్లు, బిఎంఎస్ ఎస్.నాగేశ్వరరావు, ముస్లిం ఎంప్లాయీస్ సభ్యులు ఎండీ ఆసిఫ్,జా పాషా, అలీం, తాజు, అమన్, నయీమ్, బషీర్, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు



అశ్వారావుపేట ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ )- అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర తొలి ట్రైకార్ చైర్మన్ మరియు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తాటి వెంకటేశ్వర్లు నియోజకవర్గ ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు 'శ్రీ క్రోధి నామ సంవత్సర' ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉగాది పచ్చడిలోని షడ్రుచుల వలె జీవితంలోని కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ అందరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తాటి వెంకటేశ్వర్లు పునరుద్ఘాటించారు. రైతులు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో ఈ నూతన సంవత్సరం కొత్త వెలుగులు నింపాలని ఆయన కోరుకున్నారు.

## ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ

**-లబ్ధిదారులకు గ్యాస్ పొయ్యి అందించిన మండల బిజెపి అధ్యక్షుడు భూక్యా రమేష్**



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా మంజూరైన ఉచిత గ్యాస్ పొయ్యి సిలిండర్లను బుధవారం మండల అధ్యక్షుడు భూక్య రమేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేసారు. జూలూరుపాడు సురారం, వినోభ నగర్, గుండెపుడి, బేతాళపాడు, కాకర్ల, కొమ్ముగూడెం, పడమటి నరసాపురం గ్రామాలకు చెందిన మహిళా లబ్ధిదారులకు గ్యాస్ పొయ్యి,సిలిండర్లను అందించారు.ఈ సందర్భంగా భూక్య రమేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని అందుబాటులోకి తెచ్చి అమలు చేస్తుందన్నారు.ఈ పథకం ద్వారా మండలంలో అనేక మంది మహిళలు లబ్ది పొందారని పేర్కొన్నారు.పొగ రహిత వంటిల్లు,మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఈ పథకం ఎంతో మేలు చేస్తుందని రమేష్ అన్నారు.దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి మహిళకు ఈ పథకం వర్తిస్తుందని మండల బిజెపి అధ్యక్షుడు రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రామారావు, భూక్య శ్రీను, యువమోర్చా అధ్యక్షుడు రాంబాబు, కార్యదర్శి బాబులాల్, నవీన్, గోపాల్ రావు, వీరభద్రం, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ధ్యేయంగా రంజాన్ దుస్తులు పంపిణీ

**-సర్పంచ్ వాసం సుస్మిత**



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం పేద ముస్లింలకు అందిస్తున్న దుస్తులను మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో తహసిల్దార్ జగదీశ్వర ప్రసాద్ అధ్యక్షతన సర్పంచ్ వాసం సుస్మిత చేతుల మీదుగా ఈద్ తోఫా దుస్తులు ముస్లిం సోదరీమణులకు పంపిణీ చేశారు. రూ 28 వేలు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పండుగ పూట ప్రతి ముస్లిం కుటుంబం సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కానుకలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అతహర్,ఉప సర్పంచ్ ఆరిఫ్, మహిళ నాయకురాలు పానుగంటి మంగ,ముస్లిం మత పెద్ద ఉపాధ్యక్షులు నయుమ్, ఆర్ ఐ రామయ్య, సీనియర్ అసిస్టెంట్ ఎర్రయ్య,జిపిఓలు రాధ కుమారి,రమణ,అటెండర్ అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ 32వ వార్షికోత్సవం

-విలువలతో కూడిన విద్యా కేంద్రాలు మన శిశు మందిరాలు
-ప్రాంత శైక్షనిఖ్ ప్రముఖ్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు
-విలువలతో కూడిన విద్య కోసం పిల్లలను శిశుమందిరాలలో చేర్పించండి
-పాఠశాల అధ్యక్షులు తాటిపల్లి శంకర్ బాబు









కొత్తగూడెం,సూర్య (మేజర్‌న్యూస్)-కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 60వ డివిజన్ కూలిలైన్‌లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ 32వ వార్షికోత్సవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలకు పుర ప్రజలు, వ్యాపార దిగ్గజాలు తల్లిదండ్రులు ప్రశంసలు కురిపించారు.ఆచార్యులు విద్యార్థులచే నిర్వహించిన ఏ దేశమేగినా ఎందుకాలిన అని నృత్య గీతం పాఠశాల ప్రాంగణం అలవాడింది,ప్లాస్టిక్ భూతం, వైకుంఠ దైవాల వాక్యానము, కలియుగ నారదల తీరు తెన్నులు, పుర ప్రముఖులకు స్వాగతం, శిశు వాటికల నృత్య ప్రదర్శన, కాకతీయ కోట మీద ఫోక్ సాంగ్లతో వార్షికోత్సవ వేడుకలు విద్యా విషయ సాంస్కృతిక వేడుకలుగా అలరాడాయి. పాఠశాల పాఠశాల విశిష్ఠాధిగా ప్రాంత సైక్షానికి ప్రముఖ శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు పాల్గొని ప్రసంగిస్తూ,శ్రీ సరస్వతీ శిశు మందిరాలు విలువలతో కూడిన విద్యా కేంద్రాలని, రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా చాలా విద్యా కేంద్రాలు మా దేశంలో నిర్వహించబడుతున్నాయన్నారు. శ్రీ సరస్వతీ విద్యాపీఠం, విద్యా భారతి అఖిల భారతీయ శిక్ష సంస్థానకు అనుబంధంగా చాలా పాఠశాలను నడుస్తున్నాయని, తల్లిదండ్రులు పిల్లల భవితవ్యం కోసం అఖిలభారతీయ విద్యాసంస్థాన్ ఆధ్వర్యంలో నడపబడుచున్న శ్రీ సరస్వతీ శిశు మందిరాలలో ప్రవేశం కల్పించి పిల్లల భవిష్యత్తు కోసం పాటుపడాలని తల్లిదండ్రులకు, పుర ప్రజలకు,ఆయన దిశా నిర్దేశం చేశారు. పాఠశాల అధ్యక్షులు తాటిపల్లి శంకర్ బాబు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు కానున్నారని, రాబోయే తరాలకు జాతికి దేశభక్తితో సాగే విద్యార్థి సంపదను అందించుడిలో పౌరవిధిగా విద్యాసంస్థలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. దేశభక్తి, ధర్మ నిరతిని కుటుంబ ప్రబోధన్ ను తెలుగు హిందీ ఇంగ్లీషు సంస్కృతం భాషలలో, సదాచారం తో బోధిస్తున్న ఏకైక పెద్ద సంఘమైన శ్రీ సరస్వతీ విద్యాపీఠం అఖిల భారతీయ విద్యాసంస్థలకు అనుబంధంగా దేశవ్యాప్తంగా ఉన్నాయని, విద్యాసంస్కర్తలు శ్రీ సరస్వతి శిశు మందిరాల అభివృద్ధికి, పేద బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి ముందుకు రావాలని ఆయన పేర్కొన్నారు. పాఠశాల 1994 ప్రారంభం నుండి నేటి వరకు మా తల్లిదండ్రుల స్ఫూర్తిని గుర్తెరిగి పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని, ఎల్లవేళలా అందిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు . పాఠశాలలో 1994 -2002 విద్యా సంవత్సరం లో ఆచార్యులుగా సేవలందించిన వెంకటేశ్వర ఆచార్యులు, సత్యనారాయణ ఆచార్యులను ఈ సందర్భంగా ,పూర్వ విద్యార్థి పరిషత్ ,అధ్యక్షులు కార్తీక్ వారి మిత్రబృందం మోడం పవన్ కుమార్ వరలక్ష్మి ,స్వచ్ఛత ,రంజిత్ ,కార్తీక్, వెంకటేష్ ,అనూష ,శ్వేత ,రేష్మ ,శ్రావణి లు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి గుర్రం వెంకటరెడ్డి కోశాధికారి రామానుజం ఆచార్య ఆర్ఎస్, వైస్ ప్రెసిడెంట్ మోహన్ రావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ దిగ్గజాలు, లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం డైరెక్టర్లు, అడ్వైజరీ కమిటీ డైరెక్టర్లు కోడుమూరు శ్రీనివాస్ పల్లపోతు శ్రీనివాస్ హరిత ప్రకాష్ భోగ నారాయణ తేరాలవీరభద్రరావు, గునిపాటి ఆనంద్, అరిమిశెట్టి నాగేశ్వరరావు, రాంబాబు, విభాగ్ సహ కార్యదర్శి పిల్లి రాజేశ్వరరావు, ఖమ్మం వరంగల్ విభాగ్ శైక్షనిఖ్ ప్రమఖ్ ,మాతృభారతి అధ్యక్షులు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మహిళా అధ్యక్షులు తాటిపల్లి రాజేశ్వరి, భద్రాచలం శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రధానాచార్యులు గీతామాత,పాఠశాల ప్రధానాచార్యులు గుంజపడిగ స్రవంతి, గణిత విభాగ్ ఆచార్యులు రజిని, ఆంగ్ల భాష విభాగ్ ఆచార్యులు ఈద కల్పన, సైన్స్ విభాగ్ ఆచార్యులు కాపు కల్పన , శిశు వాటిక ఆచార్యులు నంది పద్మ, హేమలత, సాంస్కృతిక విభాగ్ కోఆర్డినేటర్ ఆచార్య తడికల సాహిత్య తల్లిదండ్రుల కమిటీ, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# కార్మికులు, భద్రత, సంక్షేమ కోసమే నూతన లేబర్ కోడ్స్

- సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఇనపనూరి





కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- కార్మిక వర్గం భద్రత సంక్షేమం కోసమే కొత్త లేబర్ కోడ్స్‌ను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని బిఎంఎస్ అనుబంధ సింగ్ సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సాంఘ్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఇనపనూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం బిఎంఎస్ ప్రధాన కార్యాలయంలో కేంద్ర ఉపాధ్యక్షురాలు దొడ్డి నిర్మల అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాట్లాడారు. కార్మికుల మేలుకోసమే కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా మార్చిందని వీటిని అమలు చేసేందుకు ముందుకొచ్చిందన్నారు. అయితే దీనిలో భాగంగానే సింగరేణి అధికారులు, కాంట్రాక్టర్లకు, కార్మికులకు తప్పనిసరిగా అవగాహన కల్పించాలని కోరారు.కార్మికుల సంక్షేమ హక్కులు భద్రత, వేతన నిర్మాణం. పారదర్శక ఉద్యోగ వ్యవస్థ కోసం కేంద్ర ప్రభుత్వం కొత్త లేబర్ కోడ్స్ ను రూపొందించినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో దొడ్డి నిర్మల, ఎడ్ల రాకేష్, గుర్రం సృజన్, పిట్టల రాజశేఖర్, మంద అజయ్, శేష సాయి, సంతోష్ నాయక్, లావుడియా నవీన్, మాధురి, మానస ,వెంటేష్, కొమ్మ నాగేశ్వరరావు, విజయ్, సురేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# 29వ డివిజన్‌లో రంజాన్ తోఫా అందజేత

- రంజాన్ శుభాకాంక్షలు తెలిపినమాచర్ల శ్రీనివాస్

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం నగర పాలక సంస్థ పరిధిలోని 29వ డివిజన్లో శాసనసభ్యులు ఎమ్మెల్యే సూచనలతో రంజాన్ తోఫాను బుధవారం సిపిఐ నాయకులు, మాజీ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు అతి పెద్ద పండుగ అయిన రంజాన్ పండుగను 30 రోజుల ఉపవాస దినాల అనంతరం రంజాన్ వేడుకలను ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు. పేద ముస్లింలకు ఎమ్మెల్యే శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సూచనల మేరకు సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా తన సొంత ఖర్చులతో పేద ముస్లింలకు రంజాన్ కానుకగా తన ద్వారా తోఫాను అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కైసర్, గోపాల్,సాయి, శ్యామ్, ప్రగతి నగర్ రవి,రాజు, శరత్, బాలరాజు,శంకర్, కిషోర్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రుద్రంపూర్ డిస్పెన్సరీ లో ఫిజియోథెరపీ యూనిట్ ప్రారంభం



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ డిస్పెన్సరీ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధునిక ఫిజియోథెరపీ యూనిట్ ను బుధవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు అధ్యక్షతన . సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ (ప్రాజెక్ట్స్) కె. వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రుద్రంపూర్ డిస్పెన్సరీలో ఫిజియోథెరపీ యూనిట్ ఏర్పాటు చేయడం ద్వారా కొత్తగూడెం ఏరియాలో పనిచేయుచున్న సింగరేణి ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు స్థానిక కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ యూనిట్‌ను మరింత ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి పరచేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు.అలాగే సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని, ఉద్యోగుల ఆరోగ్యం, సంస్థకు అత్యంత ముఖ్యమని తెలిపారు. ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, స్థానిక కాంట్రాక్ట్ ఉద్యోగులు ఈ ఫిజియోథెరపీ యూనిట్ ద్వారా అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే మునుముందు రుద్రంపూర్ డిస్పెన్సరీని అత్యాధునిక సదుపాయాలతో తీర్చిదిద్దాల్సిందిగా సంబంధిత చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్. కిరణ్ రాజ్ కుమార్ ను ఆదేశించడం జరిగింది. ఉద్యోగులు వైద్య పరీక్షల కొరకు మెయిన్ హాస్పిటల్ వరకు రాకుండా దగ్గర ఉన్న రుద్రపూర్ డిస్పెన్సరీ నందు వైద్య సేవలు పొందుకోవడం ద్వారా మెయిన్ హాస్పిటల్ వరకు వచ్చే దూరాన్ని, సమయాన్ని వారు న ద్వి ని యొ గా గ వ ర ం చ ు క ం టా ర ని తెలియజేశారు.అనంతరం డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ (ప్రాజెక్ట్స్) కె. వెంకటేశ్వర్లు వి.కె కోల్ మైన్స్‌ను సందర్శించి, వ్యూ పాయింట్ నుండి బొగ్గు ఉత్పత్తి చేయు పని స్థలాలను పరిశీలించి, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయుటకు కావలసిన సూచనలను, సలహాలను సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్. కిరణ్ రాజ్‌కుమార్, కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున రావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి నరసింహారావు, ఏజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు ఇతర విభాగాధిపతులు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మోడ్రన్ ఇక్రా స్కూల్లో ఘనంగా, ముందస్తుగా రంజాన్, ఉగాది పండుగ వేడుకలు

**హెచ్ఎం పర్వీన్ సుల్తానా, అబ్దుల్ బాసిత్**







కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- షడ్రుచుల జీవన పయనంలో కొత్త ఆశలు ఆశయాలతో నూతన సంవత్సర వేడుకలను ముందుగానే మోడ్రన్ ఇక్రా పాఠశాలలో బుధవారం ఘనంగా జరిగాయి. అయితే పరాభవ నామ ఉగాది సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రేమ, కరుణ, శాంతి, సహనం, దాతృత్వం, క్రమశిక్షణ సమానత్వం, సోదరభావం ధార్మిక చింతనలకు ప్రతిరూపం రంజాన్ పండుగ జరుపుకోబోతున్న వారికి ఈద్ ముభారక్ చెబుతూ, కొత్తగూడెం కార్పొరేషన్, 14వ డివిజన్ లోని మోడ్రన్ ఇక్రా పాఠశాలలో కులమతాలకు అతీతంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు. విద్యార్థిని, విద్యార్థులు ఆనందోత్సాహాలతో పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా మాట్లాడుతూ భిన్న కులాలు విభిన్న మతాలు సంస్కృతుల సమ్మేళనం మన భారత దేశం. ఇక్కడ అనునిత్యం ఏదో ఒక పండుగ సందడి చేస్తూనే ఉంటుంది. ఒండోకరి పండగలను గౌరవించుకుంటూ అందరూ కలిసి మెలిసి పండుగ ఆనందాలను పంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ హిందూ,ముస్లిం, సిక్కు క్రిష్టియన్ అందరూ కలిసి అజ్ఞాన అంధకారాన్ని దూరం చేసి మంచి మానవతా విలువలు పెంపొందించే దేవాలయం పాఠశాల అని అందులో చిన్నప్పటి నుంచే చిన్నారులకు ఒకరి పండుగలను మరొకరు గౌరవించుకుంటూ జీవించే శిక్షణ ఇవ్వాలి అని అన్నారు. సకల చెడులను దహించి మంచి మానవతా విలువల శిక్షణ పొంది రాబోయే పరాభవ నామ ఉగాది నూతన సంవత్సర లో సుఖసంతోషాలతో ప్రేమానురాగాలతో భారాతీయులందరూ కలిసి మెలిసి జీవించేలా ఆ పై వాడు కరుణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాలలో రంజాన్, ఉగాది విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థులు చేసిన నృత్య గానాలు, ప్రసంగాలు అలరించాయి. ఉపాధ్యాయులు విద్యార్థులు ఒండోకరికి పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిరీషా, నుసరత్, లక్ష్మీ ప్రసన్న, విజయలక్ష్మీ, సల్మా, జేఫీషా, సరస్వతీ, సల్మా జబీన్, నాజియా తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బందిని సన్మానించిన మొద్దులగూడెం పంచాయతీ పాలకవర్గం



దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్ )-మండలపరిధిలోని మొద్దులగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో పాలకవర్గం అందరూ కలిసి సిబ్బందిని బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించి నిత్యవసర సరుకుల కిట్ అందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బేతం రుక్మిణి మాట్లాడుతూ పారిశుద్ధ్యం, నిరంతరం మంచినీటి సరఫరా జరుగుతున్నాయంటే దానికి కారణం పంచాయితీ సిబ్బంది అని వారి సేవలను గుర్తించి సన్మానించుకోవడం మన అందరి బాధ్యత అని , గౌరవ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఎప్పుడూ చెబుతుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కూరం సరస్వతి, పంచాయతీ సెక్రెటరీ రాంబాబు, వార్డు సభ్యులు మోరంపూడి లక్ష్మి నరసమ్మ, రాజిని చెన్నారావు, కుంచం శిరోమణి, శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు బొగ్గం యెహోషువ, దొండపాటి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్**

దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)- గ్రామపంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వేతనాలను గ్రామపంచాయతీ నిధుల నుండి చెల్లించాలని నిర్ణయిస్తూ జారీ చేసిన మెమోను తక్షణమే రద్దు చేయాలని,బకాయి వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. బుధవారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో రవీంద్రరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ గతంలో కూడా పంచాయతీ కార్మికులకు గ్రామపంచాయతీ నిధుల నుండే వేతనాలు కేటాయించేవారని పంచాయతీలో నిధులు సరిపోని పరిస్థితిలో కార్మికుల జీతాలు ఆపే పరిస్థితి ఉందన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని కార్మికుల వ్యక్తిగత ఖాతాలకు జమ చేస్తామని అందుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు మరలా గ్రామపంచాయతీల ద్వారానే వేతనాలు తీసుకోవాలని మెమో జారీ చేయటం దురదృష్టకరమైన అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా గ్రామపంచాయతీ దగ్గర కార్మికుల కాళ్లు మొక్కుబడి గాఎమ్మెల్యేలు కాళ్లు కడిగితే పంచాయతీ కార్మికుల కడుపు నిండదని వారికి ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలన్నారు. ఎండల తీవ్ర త దృష్ట్యా కార్మికులకు ఒక్క పూట పని కల్పించాలని,కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి, రఘు, రామకృష్ణ, మల్లేశ్వరి, విజయలక్ష్మి, భవాని, యశోద, తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన భద్రాద్రి యువ టి-10 మెగా ఆక్షన్ క్రికెట్ టోర్నమెంట్



**-విజేతగా ఆర్వీ-11 జట్టు...రన్నరప్‌గా ముజ్జు-11 జట్టు**

భద్రాచలం ఆర్‌సి సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలం సమీపంలోని మేడువాయి గ్రామంలోని డా. పాల్--రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్‌లో భద్రాద్రి యువ ఆధ్వర్యంలో నిర్వహించిన భద్రాద్రి యువ ౦-10 మెగా ఆక్షన్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. ప్రారంభం నుండి ఫైనల్ వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ టోర్నమెంట్ భద్రాద్రి ప్రాంతంలో క్రీడా పండుగగా నిలిచింది. ముగింపు సందర్భంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో దుమ్ముగూడెం చెందిన ఆర్వీ--11 మరియు మణుగూరు చెందిన ముజ్జు-11 జట్లు తలపడ్డాయి. ముందుగా బ్యాటింగ్ చేసిన ముజ్జు-11 జట్టు 10 ఓవర్లలో 105 పరుగులు సాధించగా, లక్ష్యాన్ని ఆర్వీ-11 జట్టు కేవలం 8.1 ఓవర్లలో చేధించి విజయం సాధించింది. విజేతగా నిలిచిన ఆర్వీ-11 జట్టు రూ.55,555 నగదు బహుమతి మరియు భారీ ట్రోఫీని అందుకోగా, రన్నరప్‌గా నిలిచిన ముజ్జు--11 జట్టు రూ.33,333 లు, ట్రోఫీని అందుకుంది. అనంతరం వివిధ విభాగాల్లో క్రీడాకారులకు ట్రోఫీలు అందజేయడంతో పాటు ప్రేక్షకుల కోసం ఏర్పాటు చేసిన లక్కీ డ్రా గిఫ్ట్ హ్యాంపర్లను కూడా పంపిణీ చేశారు. ఈ ముగింపు కార్యక్రమానికి భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మారావు, నందిని రెసిడెన్సీ అధినేత నక్కా ప్రసాద్, డా. పాల్--రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ సెక్రటరీ జక్రయ్య, ఎటపాక జడ్పీటీసీ ఉబ్బా సుస్మిత, కాంగ్రెస్ నాయకులు ఎండీ జిందా, ఉబ్బా వేణు, బీజేపీ నాయకులు మోహన్ కృష్ణ, రమేష్, ఉపాధ్యాయులు కారం సర్వేశ్వరరావు, యంగ్‌బాయ్స్ లోకేష్ పాల్గొని క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి చూపడం అభినందనీయమని, ఇటువంటి టోర్నమెంట్లు గ్రామీణ ప్రాంత యువతకు ప్రతిభను ప్రదర్శించుకునే వేదికగా నిలుస్తాయని తెలిపారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, జట్టు భావన మరియు ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తి పెంపొందుతాయని పేర్కొన్నారు. ఐపీఎల్ తరహాలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో మొత్తం 208 మంది క్రీడాకారులను 16 జట్లు వేలంపాట ద్వారా ఎంపిక చేసుకుని మార్చి 8 నుండి 18 వరకు మ్యాచ్‌లు ఉత్సాహభరితంగా కొనసాగాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహా పరిసర ప్రాంతాల యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ క్రీడా వేడుకను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు కుంజా సంతోష్, పందా అమృతరావు (అంబు), తాళ్ళ నాగరాజు, తాళ్ళ రమేష్, శీలం నాగరాజు, శ్రీకాంత్, నాగార్జున, గోపి, సుమన్, భార్గవ్, శ్యామ్, మున్నా భాయ్, రోహిత్ పాషా, ఖాసీం, రాము, నరేందర్, మంచు మనోజ్, దినేష్, గణేష్, చింటు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంగా ఉంటే ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనవచ్చు

**-డాక్టర్ వీరబాబు**

**-99 రోజుల ప్రణాళికలో భాగంగా కేజీబీవీ,గిరిజన ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం**





జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం,పడమట నర్సాపురంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బుధవారం వైద్య ఆరోగ్య శాఖ నోడల్ అధికారి,పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ వీరబాబు ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసారు.వైద్య శిబిరంలో విద్యార్థులకు పలు పరీక్షలు ఆరోగ్య పరిరక్షణ పై సలహాలు సూచనలిచ్చారు.అనంతరం పిల్లల ప్రత్యేక వైద్యం నిపుణులు డాక్టర్ వీరబాబు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 99 రోజుల ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెంలోని అన్ని టీవీవీపీ ఆసుపత్రులకు ప్రజాపాలన నోడల్ అధికారి ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జూలూరుపాడు కేజీబీవీ 180,నర్సాపురం ఆశ్రమ పాఠశాలలో 421మంది విద్యార్థులను పరీక్షించడం జరిగిందని, పరీక్షించినఅనంతరం విద్యార్థులకు ఆరోగ్యం, విద్య, వ్యక్తిగత పరిశుభ్రత,ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఒత్తిడిని ఎదుర్కొవడం, మానసిక ఆరోగ్యం వంటి అంశాలపై తగు సూచనలు ఇవ్వడం జరిగిందని డాక్టర్ వీరబాబు తెలిపారు.14 నుంచి 15 ఏళ్ల బాలికలకు హెచ్పివి వ్యాక్సినేషన్, యుక్తవయస్సులో ఉన్న బాలికలలో రక్తహీనత నివారణ,వారానికోసారి ఐరన్ ఫోలిక్ యాసిడ్ సప్లిమెంటేషన్లో హఠాత్తుగా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు.విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటే ఎలాంటి పరిస్థితుల్లోనైనా విజయం సాధించవచ్చని, తద్వారా పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరచవచ్చని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందించి, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని డాక్టర్ వీరబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, కేజీబీవీ,బాలికల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

**- సింగరేణి కార్పొరేట్ కార్యాలయములోస్ట్రక్చర్ సమావేశం.**



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)– ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కార్పొరేట్ ఏరియాలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని జిఎం( పర్సనల్) ఐ ఆర్ అండ్ పిఎం కవిత నాయుడు పేర్కొన్నారు. సింగరేణి ప్రధాన కార్యాలయములోని జిఎం(పర్సనల్) ఐఆర్అండ్ పిఎం ఛాంబర్ లో బుధవారం సింగరేణి సంస్థ కార్పొరేట్ ఏరియా పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన సమస్యలపై జిఎం(పర్సనల్), ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు అధ్యక్షతన ప్రాతినిధ్య కార్మిక సంఘం (ఐఎన్‌టియూసి) నాయకులతో నిర్మాణాత్మక స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలోమెయిన్ వర్క్‌షాప్‌లో మురుగునీటి వ్యవస్థ మరమ్మత్తు లను నిర్వహించి నీరు నిలవ కుండా చేసి పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు.సెంట్రల్ వర్క్‌షాప్ ( సిడబ్ల్యూఎస్ ) లోపల క్వాలిటీ కంట్రోల్ డిపార్ట్‌మెంట్ షెడ్ నుండి గేట్ వరకు అంతర్గత రహదారి నిర్మాణం చేపట్టాలని కార్మిక సంఘ నాయకులు సూచించారు.కొత్తగా నిర్మించిన ఎంసీ క్వార్టర్ల కేటాయింపు ప్రక్రియలో “ఇల్లు కోల్పోయిన వారికి” (ప్రాజెక్టు వల్ల స్థానభ్రంశం చెందిన వారికి) ప్రాధాన్యత ఇవ్వాలని చూపించారు. అంతేగాక ఉద్యోగులకు న్యాయం జరిగేలా చూసేందుకు, కొన్ని క్వార్టర్లను గ్రేడ్ వారీ సీనియారిటీకి బదులుగా సర్వీస్ వారీ సీనియారిటీ ఆధారంగా కేటాయించాలని కోరారు.కోతుల బెడద కారణంగా ఎంసీ, ఎండీ క్వార్టర్ల నివాసితులు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. తక్షణ నివారణ చర్యలు (వలలు వేయడం, బోనులతో పట్టుకోవడం లేదా అటవీ శాఖ సమన్వయం) చేపట్టాలని కోరడమైనది.ఎలక్షన్ డ్యూటీ కి వెళ్లినప్పుడు టిఏ తో పాటు డిఏ కి కూడా అర్హత ఇవ్వాలన్నారు.ఎస్టాబ్లిష్ మాన్యువల్ ప్రకారం 15 నెలల లోపు పిల్లల తల్లులకు రెండు నర్సింగ్ బ్రేక్ పేర్కొన్నప్పటికీ, దీనిని అమలు చేయడానికి ప్రస్తుతం అధికారిక, స్పష్టమైన సర్క్యులర్ ఏదీ లేదని పేర్కొన్నారు. అన్ని విభాగాలలో నర్సింగ్ బ్రేక్ విరామ విధానాలను ప్రామాణీకరించడానికి ఒక అధికారిక పరిపాలనా సర్క్యులర్‌ను జారీ చేయాలని కోరారు.సెల్లార్ సమీపంలో కొత్తగా అభివృద్ధి చేసిన పార్కింగ్ ప్రదేశంలో పైకప్పు నిర్మాణాలు లేకపోవడం వల్ల వాహనాలను ఆరుబయట నిలుపుతున్నారన్నారు. నిరంతరం అధిక ఉష్ణోగ్రతలకు, భారీ వర్షాలకు గురికావడం వల్ల వాహనాలు వేగంగా పాడవుతున్నాయని తెలిపారు.ఇనుప ఫ్రేమ్ షెడ్ల నిర్మాణం కోసం సంబంధిత వారికి సలహా ఇవ్వవలసిందిగా కోరారు.సింగరేణి ప్రధాన కార్యాలయ గెట్ వద్ద పైకప్పుపై ఒక షెల్టర్‌ను నిర్మించవలసిందిగా కోరారు . భద్రతా సిబ్బంది ప్రస్తుతం తీవ్రమైన వేడిలో పనిచేస్తున్నారు కావున వారి ఆరోగ్యానికి, కార్యాచరణ సామర్థ్యానికి ఇండోర్,కప్పు ఉన్న పోస్ట్ చాలా అవసరమని పేర్కొన్నారు.ప్రస్తుతం, వర్క్‌షాప్ ఉద్యోగులకు “మైన్ షూస్” జారీ చేయబడుతున్నాయన్నారు. అయితే, కార్పొరేట్ వర్క్‌షాప్‌లలో పని చేసే తీరును దృష్టిలో ఉంచుకుని, వాటికి బదులుగా ఓసీ (ఓపెన్ కాస్ట్) ప్రాజెక్ట్ షూస్‌ను అందించవలసిందిగా కోరారు. పీడియాట్రిక్ వార్డులో పిల్లలు బెడ్ పై నుండి కింద పడకుండా నిరోధించడానికి ఒక కీలకమైన భద్రతా చర్యగా పీడియాట్రిక్ వార్డులో సైడ్ గార్డులతో కూడిన పడకలను ఏర్పాటు చేయడం, ఆసుపత్రిలో ఉన్న సమయంలో ప్రాథమిక సౌకర్యాన్ని నిర్ధారించడానికి రోగి సహాయకుల కోసం ప్రస్తుతం ఉన్న చెక్క పడకలను మెత్తని స్పాంజ్ పడకలతో మార్చాలని పేర్కొన్నారు. పేర్కొన్న పది అంశాలపై సుధీర్ఘముగా సమీక్షించి సంస్థ పరిధిలో ఉన్న మేరకు వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని జిఎం కవితా నాయుడు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) –కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, ఏసిఎంఓ ఎం.ఉష, ఏజిఎం(ఐఈ) సిహెచ్.వెంకయ్య, ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, ఏజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ కేసా నారాయణ రావు, ఎస్ఈ (సివిల్) రాజేంద్ర ప్రసాద్, ఎస్ఈ(సేఫ్టీ) ఎం.నరేందర్, జూనియర్ ఇన్స్పెక్టర్ డి.నారాయణ రెడ్డి, ఐఎన్‌టియూసి కార్పొరేట్ ప్రతినిధులు సంజయ్, లలిత లక్ష్మి, ఇతర సంబంధిత డిపార్ట్మెంట్ల అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రి తుమ్మల



దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)–అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ‘శ్రీ క్రోధి నామ సంవత్సర’ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఉగాది అందరి జీవితాల్లో శాంతి, శ్రేయస్సు, సుఖ సంతోషాలు కలగజేయాలని మంత్రి పేర్కొన్నారు.

# ఈనెల 19 తేదీ నుండి 22 వరకు రైతు ఉత్సవాలు

**–తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి**



దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా, నంగునూరు మండలం, నర్మెట్ట గ్రామంలో ఏర్పాటు చేసిన ఆయిల్ పామ్ కర్మాగారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈనెల 22 న ప్రారంభం కానున్నదని తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి భుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఈనెల 19 తేదీ నుండి 22 వరకు రైతు ఉత్సవాలు నిర్వహించబడుతున్నాయన్నారు. కావున తెలంగాణ రైతులు అందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

## 22 వ వార్డు కౌన్సిలర్ శివ కిరణ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–22వ వార్డు కౌన్సిలర్ శివ కిరణ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ హాజరయ్యారు. సందర్భంగా కౌన్సిలర్ శుభ కిరణ్ , చైర్ పర్సన్ కిరణ్ మిత్రను ముస్లిం మత పెద్దలు శాలువతో సన్మానించారు. ఆహ్లాదకర వాతావరణంలో జరిగిన ఇఫ్తార్ ఇందులో మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు 20వ వార్డు కౌన్సిలర్ మొహమ్మద్ జాఫర్, 24వ వార్డు కౌన్సిలర్ శని గారపు స్మృతి రమేష్,1వ వార్డు కౌన్సిలర్ సైదు మియా ,ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు దళితరత్న మేకల శ్యామ్, రత్తారపు మల్లీశ్వరి , సుమిత్ర బాబి, చనుమల రామకృష్ణ , చంటి, నేలమరి నాగరాజు, కొండపల్లి సంపత్, సంతు , క్రాంతి, కమల్ మలిపెద్ది, పీఎస్ఆర్ జిల్లా అభిమాన నాయకులు అవునూరి గణేష్, బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

